నవలిక



పి. చంద్రశేఖర ఆజాద్

# అడవి

బొమ్మలు: జావేద్



పి. చంద్రశేఖర అజాద్ కథా వస్తువు విస్తృతమైనది. 200కు పైగా కథలు రాశారు. 25 నవలలు రాశారు. అనేక బహుమతులు అందుకున్నారు. ‘ అందమైన పూలతోట ’, ‘ మా హృదయం ’ బాలసాహిత్యంలో ఆయన ప్రయోగాత్మక రచనలు. మానవీయ విలువలకోసం ఆరాటం ఆయన రచనల్లో కనిపిస్తుంది.

ఉలిక్కిపడి లేచాడు రాజయ్య

గాఢాంధకారం. కరెంట్ పోయిందా అనుకున్నాడు. ఫ్యాన్ తిరుగుతున్న చప్పుడు వినిపిస్తోంది. పడుకోబోయేముందు బెడ్‌లైట్ వేసిన గుర్తు. బల్బ్ మాడిపోయి ఉంటుందా ? లేచి చూద్దాం అనిపించింది గాని అంతలోనే భయం కలిగింది.

పక్కనే ఇవేమీ పట్టనట్టు హాయిగా నిద్రపోతోంది రుక్మిణి. ఇంత చీకటిలో తన కసలు నిద్రెలా పడుతోంది ?

మొన్నటిదాకా వెలుతురంటే భయం. ఏమాత్రం కంటికి వెలుతురు సోకినా వెంటనే మెలకువ వచ్చేది. కనీసం బెడ్‌లైట్ వుండనీయమని రుక్మిణి ఎన్నోసార్లు మొత్తుకుంది. తనే ఆమెకూ చీకటిని అలవాటు చేశాడు.

అలాంటిది......

దాహం అవుతున్నట్లుగా అనిపించింది. మంచం దిగాలంటే భయం..... అవును. భయమే. ఆ విషయం రుక్మిణికి చెబితే నవ్వుతుంది. విసుక్కుంటుంది కూడా. తప్పదు. గొంతు ఎండిపోయేలా వుంది. ఇలానే వుంటే ఆ చివరి క్షణాల్లో, నాలికతో పెదవులు తడుపుకుంటూ–...కళ్లు వెలికి వస్తుండగా....

“ రుక్మిణీ ” అరిచినంత పని చేశాడు.

“ అమ్మో ” అరిచింది బిగ్గరగా.

“ నే.... ను ” రాజయ్య గుండెలు వేగంగా కొట్టుకుంటుండగా మెల్లగా అన్నాడు.

“ అయితే అర్థరాత్రి అరుపు లేమిటి ? ”

“ చీకటిగా వుంది ”

“ నేనే నిద్రపట్టక లైట్ తీశాను ”

“ దాహంగా వుంది ”

“ మగమహారాజులు. దాహమయితే కుండలో నీళ్లు ముంచుకు తాగొచ్చు. బంగారంలాంటి నిద్ర చెడగొట్టాల్సిన పనేముంది. అయినా లోటా మంచం పక్కన పెడతానని చెప్పాను. వద్దు అన్నారు. లైట్ వేసుకుందామన్నాను. అదీ వద్దన్నారు. అసలేం జరిగిందో చెప్పండి ” అంది కోపంగా

“ మంచినీళ్లు ” అన్నాడు దీనంగా

మంచం దిగి వెళ్లి ఓ గ్లాసుతో నీళ్లు అందించింది.

రాజయ్య గ్లాసు అందుకుని పెదవులకానించాడు.

శరీరంలోపలినుండి వెచ్చటి ఆవిర్లు బయటకు వస్తున్న భావన అంతకంతకూ పెరుగుతోంది. నీళ్లు లోపలకి జారుతుంటే గొంతుకు అడ్డం పడినట్లయింది.

“ ఏమిటి ఆలోచన ” అంది రుక్మిణి

“ అబ్బే..... ఏమీ లేదు ”

“ లోటాల్తో తాగుతారు. గ్లాసుడు నీళ్లు మింగుడు పడటం లేదా ? ”

“ అది కాదు ..... ”

“ నిజం చెప్పండి. మీవాళ్లతో తగాదా అయిందా ?”

“ లేదు ”

“ మరెందుకని మీలో మార్పు వచ్చింది. ”

“ అలాంటిదేం లేదు ”

“ అంటే నేను గుర్తించలేననుకుంటున్నారా ?”

“ అదంతా నీ పిచ్చితనం. ” అంటూ బలవంతంగా గ్లాసులో నీళ్లు తాగేశాడు.

“ సరే . ఇంక నిద్రపోండి. ఈ రోజు కాకపోతే రేపయినా ఏం జరిగిందో మీరే చెబుతారు ” అనేసి మంచం ఎక్కిందల్లా అనుమానం వచ్చి అడిగింది.

“ లైట్ వెయ్యమంటారా ?”

“ వేస్తావా ? ”

“ ఎందుకు వెయ్యనూ ” అని దిగి స్విచ్ ఆన్ చేసింది. గదిలో కొద్దిపాటి వెలుగు. ఆ మాత్రానికే రాజయ్యకు ఎంతో సంతోషం కలిగింది. రుక్మిణి ముఖంమీదకు దుప్పటి లాక్కుని పక్కకు తిరిగింది.

రాజయ్య చాలాసేపు సీలింగ్‌ని చూస్తూ గడిపాడు. ఫ్యాన్ గిర్రున తిరుగుతోంది. సంవత్సరాలూ.... దశాబ్దాలూ ముం



దుకీ, వెనక్కీ పరుగులు తీస్తున్నట్లనిపించింది. బలవంతంగా నిద్రపోవాలన్నా సాధ్యం కావటం లేదు.

ఖాకీ బట్టలు వేలాడుతున్నాయి ! ఎందుకో ఆ సమయంలో నవ్వు వచ్చింది. చిన్నతనంలో తన మిత్రులందరూ తనకి పెట్టిన పేరు “ పోలీసు రాజయ్య ”

“ నిన్ను చూస్తేనే పోలీసుని చూసినట్లుంటుందిరా . చూస్తుండు. ‘ రాజయ్యా జూ. ’ అంటే జూనియర్ రాజయ్య పోలీసన్నమాట. ఆ తర్వాత హెచ్.సి రాజయ్య వవుతావ్ ” అనేవాడో మిత్రుడు.

అదేంటిరా మనోడు ఏ సి.ఐ నో, డి.ఎస్.పి నో కాకూడదా ? ”

“. ఖచ్చితంగా కాదు. కాకూడదనే ఆడి బాబు రాజయ్యని పేరెట్టాడు. లేకపోతే ఏ రాజారావో, రాజాచంద్రనో అయుండేవాడు ”

ఆ నవ్వులు చెవిలో మారుమాగుతున్నాయి. ఎవరికీ చెప్పలేదుగానీ జీవితంలో ‘ పోలీసు ’ ని మాత్రం కాకూడదనుకున్నాడు. ఒకటి రెండు సార్లు ఆ ఉద్యోగానికి అప్లై చేసినా హాజరు కాలేదు. మరోసారి ట్రైనింగ్‌కి వెళ్లి వెనక్కి వచ్చాడు. అయినా తప్పలేదు. తనిప్పుడు పోలీసుకాకపోయినా అలాంటివాడే. రైల్వే రక్షక్.

రైల్వేస్‌కి చెందిన ఆస్థులు కాపాడాలి. అలాగే ప్రజలకు చెందినవి కూడా. వ్యాగన్లు రైలు పట్టాలమీద నిలబడిపోతాయి. వాటినిండా సరుకులుంటాయి. వాటికి కాపలా కాయాలి. ఎప్పుడు కావాలంటే అప్పుడు హాజరు కావాలి. శెలవు కావాలంటే దొరకదు. యస్.ఐ గారి చుట్టూ తిరగాలి. ఆయనేం చెబితే అది చెయ్యాలి.

ఓ సారి ఆవిడే పిలిచింది.

“ రాజయ్యా! పిల్ల దొడ్లోకి పోయినట్లుంది చూడు ” అంది

“ అవునమ్మగారూ ” అన్నాడు.

“ కొంచెం నీళ్లు పోసి కడగరాదూ ”

కళ్లలోకి రక్తం తన్నుకొచ్చింది. ఒక్కసారి పోలీసు బట్టలు విసిరేసి అర్ధనగ్నంగా ఎక్కడికైనా పారిపోవాలనిపించింది. తలుచుకుంటేనే యాక్ థూ...

“ ఏంటలా రాయిలా నిలబడ్డావ్. అయ్యగారికి చెప్పమంటావా ?” తిరిగి గుర్తు చేసింది రాజయ్య కర్తవ్యాన్ని .

యస్.ఐ గారు గుర్తొచ్చారు. అదేంటో ముందుగా ఆ ‘మీసాలు’ గుర్తొచ్చాయి. ఈ ప్రభుత్వంవారు చాలా తమాషాగా రూల్స్ పెడతారు. క్రాప్ మాత్రం అంటకత్తెర వేయించాలి. మీసాలు ఎంత పెంచినా ఫర్వాలేదు.

రొయ్యమీసాలు. కొసలు మెలేస్తాడు. వాటిని శాసించగల పై అధికారులు వచ్చినప్పుడు మాత్రం కొసలు కిందకు దిగుతాయి. యస్.ఐ. చాలా చతురుడు.

ఓ సారి ఇలానే ఎవరో పిల్ల ముడ్డి కడుగుడు విషయంలో తటపటాయిస్తే ఆఫీస్‌లో ఓ ముక్క అడిగేడంట.

“ ఏవయ్యా.... నేనేవన్నా జాత్తక్కువ వాడ్నా. నా పిల్ల నీ పిల్ల లాంటిది కాదా.... రెండు చెంబులు నీళ్లు పోస్తే నీ కొచ్చే నష్టమేందయ్యా ” అని.

అతనేం చెప్పేడో తెలియదు. హెడ్ రక్షక్ మాత్రం అనుభవమంతా రంగరించి చెప్పేడు.

“ ఆడి పిల్లలు మన పిల్లలే. వేరేరకంగా అర్థం చేసుకోబాండి. పోలీసుద్యోగంలో కొచ్చాక ఈ పని చెయ్యనా పని చెయ్యనంటే కుదర్దు. జాతెక్కువాడయినా, జాత్తక్కువ్వాడయినా పైవోడేం చెబితే అది సెయ్యాల. లేకపోతే వూరవతలే నీ డూటీ”

లోపలనుండి ‘ ఏం రాజయ్యా ’ అని వినిపిస్తుండగా అరిచాడు తనే.

‘ అమ్మాయిగోరి కాళ్లు కడుగుతున్నాను సార్ ’

గాల్లో తేలివచ్చిందో నవ్వు. ఎవడానందం వాడిది. చేతులు పట్టుకుని ఇవి చేతులు కాదనుకో అంటే మామూలు మనుష

లు అంగీకరిస్తారు. పోలీసులు అలా కాదుగా.... ఏదో కడిగి కాళ్లు కడిగానని తృప్తి పడాలి.

ఛీ.... ఛీ... వెధవ బతుకు ... ఈ బతుకు బతక్కపోతే నేం... ఇలా ఇంత నీచంగా బతక్కపోతే ప్రపంచానికి నష్ట మా.... వెళ్లిపోతాను. ఇంకెప్పుడూ ఇలాంటి నీచమైన పని చే యనని వాడి ముఖం మీద చెప్పి తలెత్తుకుని మరీ వెళ్తాను అ నుకుని తలెత్తాడు

ఎదురుగా వాడే ... ఆ మీసాలే...

" రాజయ్యా ఓ కిలో రొయ్యలు తెచ్చి వలిచి కడిగి అమ్మగా రి కివ్వు. పనయ్యాక స్టేషన్‌కిరా "

" సర్ " తలూగింది

గట్టిగా ఎవరైనా రెండు చేతుల్తో ఈ తలను పట్టుకుంటే బాగుండును. అదంతే . వూగుతుంది. అడ్డంగా కాదు. భ యం.. భయం.... తల అడ్డంగా వూపటానికే కాదు మీసాలు పెంచుకోవటానికి కూడా. అదేంటో మీసాలు పెంచుకోవటం వాడి జన్మహక్కుకాబోలు. ముందు సరదాగా అన్నాడు... తర్వాత కోపంగా చూశాడు. సీనియర్ వేదాంతం చెప్పాడు.

" రాజయ్యా నీ పర్స నాలిటీకి మీసంతో పనేంటయ్యా.. స న్నగా కత్తిరించుకో.రాజకుమారుడిలావుంటావ్. హాయిగా స్టే షన్‌లో డ్యూటీ చేసుకోక నీకీ తిప్పలన్నీ ఎందుకయ్యా "

రాజకుమారుడు... అవును .. అప్పుడు 'రాజ' కుమారు డిగానే బతికాడు. ఎంతమందో చంకన వేసుకుని తిప్పేవారు. ఉదయం స్నానం చేయించి బగ్గమీదో చుక్క, ముఖంమీద అర్ధ చంద్రాకారంలో బొట్టు పెట్టడం ఆలస్యం, తీసుకు వెళ్లటానికి చుట్టుపక్కలవారంతా వంతులు.

యస్.ఐ.గాడి కూతుర్లా కాదు... ఎప్పుడూ ఎవరి మీదా తను రెండు చేయనేలేదు. వొంటికి పోయినా నవ్వుకునేవారు తప్పించి పట్టించుకునే వారు కాదు. నానమ్మ ముచ్చటపడి చె వి కుట్టించి బంగారపు తీగ వేయించినపుడు అందరూ పిల్లా డి చెవి కందిపోయిందమ్మా అని గోల ... అంతలోనే ఎంత అందంగా అమిరిందోనని పొంగిపోవటం....!

స్కూల్లో అందరు చెవికా కాడేంటి రాజయ్యా అని వెక్కిరిం చటమే. నాయనమ్మ దగ్గరకెళ్లి ఏడిస్తే " పద నేనొస్తా . ఆ ఏ డిపించే వెధవలందరి చెవులూ మెలేస్తా. నీ కేంటిరా. ఆ కాడ వేయించబట్టే ముఖానికి కళొచ్చింది. నేను బతికున్నంతకాలం తియ్యటానికి వీల్లేదంతే " అంది.

నాయనమ్మంటే ఇంట్లో అందరికీ హడల్. అమ్మ ఎదురు చెప్పదు. అందుకే ఎవరు నవ్వినా, అల్లరి పెట్టినా నానమ్మ చ నిపోయేంత వరకూ అది చెవిని అంటిపెట్టుకునే వుంది. నా యనమ్మ చనిపోయిన రోజున తలవెంట్రుకలతోపాటు అదీ తీసివేశాడు. ఇప్పటికీ నానమ్మ గుర్తుగా దాన్ని దాచుకున్నాడు. రుక్మిణి దాన్ని చెడగొట్టి చెవి పోగుల్లో కలిపేస్తానన్నా సమస్యే లేదన్నాడు.

ఇంతకూ నాయనమ్మ చచ్చిపోయాక ఏమైంది ?

మనుషులు చచ్చిపోయాక ఏమౌతారు ? తన జీవితంలో మొదటిసారి చూసిన చావు ఎవరిది ?

రాజయ్య శరీరంలో వణుకు మొదలైంది...!


భయం...... భయం... చాలాకాలం... బహుశా జీవిత మంతా వెంటాడే అనుభవం. అప్పటికింకా నాయనమ్మ బతికే వుంది....

ఆ రాత్రి....

పరీక్షలయిపోయిన చివరి రోజు మిత్రులందరూ కలసి సి నిమాకి వెళ్లారు. అందులోనూ జానపద సినిమా. సినిమా చా లా బాగుంది. ఇంట్లోవారు పంపిస్తేఇంకోసారి చూడాలనుకు న్నారు మిత్రులందరూ. ఇంటికీ సినిమా హాలుకీ మూడుకిలో మీటర్ల దూరం హాలునుండి వస్తుంటే దారిలో రైల్వే స్టేష న్.పక్కన పెద్ద బ్రిడ్జి. ఆ మెట్లు ఎక్కి అవతల పక్కకి దిగాలి. లేదా స్టేషన్ నుండి రావాలి. బండి వచ్చినప్పుడు టిక్కెట్లడుగా తారుగానీ మిగతా సమయంలో పర్వాలేదు.

తనేమో వంతెన మీదనుంచి వెళ్దామనుకున్నాడు. మిత్రు లెవరూ అంగీకరించలేదు. స్టేషన్‌నుండి వస్తున్నారు. పట్టాల

## పదవ్యూహం-3



ఆధారాలు:

**అడ్డము:**

1.చిరంజీవి నటించిన తెలుగు చిత్రం:'అల్లుడా...'(3)

4.బాలచంద్రుని భార్య(3)

6.ప్రతిమదరు లో చిక్కుకున్న స్త్రీ(3)

9.దరితో మొదలయ్యే తదనంతరం: సుందరి మిలా ఖత్తులో దాగుంది(4)

10.ఉత్తమమైన తిలకాదు: అందమైన దేవకన్నె(4)

11.సెంటెన్స్ తెలుగులో వ్రాయుము (3)

13.తోకపట్టి మధ్యలో వానరం(2)

15.పానకాలు కానలేకుంటే క్షీరము(2)

16.వారణాసి నగరంలో వర్షం(2)

18.గ్రామ్యంలో 'చేతి'అను(2)

19.పలుప్రాప్తము లో చిక్కుకున్న లోపించినది(3)

21.పెళ్లికూతురా అని అడుగు-వరుడితోపాటు ఆమె నా?(3)

22.సేరువద్ద-రుద్దవద్దు:-'కంచిగరుడ...' అం టారుకూడా(2)

23.సిగ్గులేకపోవడం(5)

24.సభాపర్వం ఆద్యంతాలలో దాగివున్న స మస్తం(2)

25.రాకు! సుమంగళి-అనడంలో చిక్కుకున్న పు వ్వు(3)

26.ఇది కలిగితే గోక్కుంటారు- నవవంటిది(3)

27.ఆరుద్రాసతి హ్రస్వనామధేయం(2)

28.ఆతపత్రం-ఆద్యంతాలు మాత్రమే తొందరగా మారి అటు ఇటు అయ్యాయి(2)

30.నాలుక చివర లేకపోతే తమిళంలో నాలుగు(2)

31.పవనం దిశలో దాగివున్న శివ వాహనం(2)

34.అందమైన పొదుగుకల ఆవు-ఒకనాటి గొప్ప నా టక కంపెనీ పేరు(3)

37.చిన్న నవల వంటిది(4)

39.మామూలు రాజు కాదు-గొప్పరాజు లేదా చక్రవర్తి(4)

41.ముల్కి విస్తరిస్తే(3)

42.సరస్వతి పేరుతో ప్రారంభమయ్యే వ్యాపారం వంటిది(3)

43."ఏడిస్తే నీ కళ్లు ....కారు"-తలవెంట్రుకలు కూ డా(3)

**నిలువు:**

1.మదరాసునిక-అందులో సురావదిలెయ్-అందాల యువతి దర్శనమిస్తుంది(4)

2.జాలరి నడుమ ల లేకుంటే...(2)

3.కామినిని పిలువు(3)

5.తాపీ ధర్మారావు పుత్రుడు, ప్రసిద్ధ చలన చిత్ర దర్శకుడు "తాపీ...."(3)

6.ప్రతిమలో భంగిమ-అందులో చిక్కుకున్న మిక్కిలి లోభం(3)

7.మామ,అత్త-అందులో 'అమ' అనకుంటే మదించి న అని అర్థము(2)

8.నలుని సతి(4)

11.ఆనవాలు లో ఆజ్ఞలేదు-వంపు వంటిది మాత్రమే వుంది(2)

12.వానరము ఆద్యంతాలు తలక్రిందులుగా(2)

14."....అలుగకురా నలుగురిలో నను ఓ రాజా' -సువర్ణసుందరి చిత్రంలో పాట(5)

15.పాములవాడి మంత్రంలో పదును లేదు(5)

17.తొమ్మిది మంది నందులు(5)

18.సేవా నికేతనం మరో రూపంలో ప్రేమ్‌చంద్ నవ ల పేరు కొద్దిమార్పుతో(5)

20.రాముడి విడిది లో ముడిది లేక గొడవ అయి పోయింది(3)

27.శాంతి నికేతనములో శాంతిని వదిలేయ్-పతాక ము(4)

29.ఆసుపత్రిలో పేకలలో పెద్దముక్క(2)

30.గరిమనాభిలో గొప్పతనంలేదు(2)

32.దివిలోవుండే దేవతలు(4)

33.ఆకలికి గురైన దానిలో చిక్కుకున్న అందాల భా మ(3)

35.పరకామణిలో చిక్కుకున్న సుందరి(3)

36.హిందీకథ(3)

38.కొడవలి చివరి సగం మాత్రమేవుంది(2)

40.జవలేని జవరాలా!(2)

దగ్గర గుంపుగా జనం కనిపిస్తున్నారు. మిత్రులతోపాటు తనూ అక్కడికి వెళ్లాడు. పెట్రోమాక్స్ లైట్ల వెలుగులో...

ఎవరో స్త్రీ.... పట్టాల నడుమ రెండుగా తెగి పడిపోయి వుంది. అంతా రక్తం. మనిషిని అలా చూడటం మొదటిసారి. పక్కనున్న మిత్రుడి చొక్కా గట్టిగా పట్టుకుని కళ్లు మూసుకున్నాడు. ఎవరో కసిరి పంపించేశారు. ఎలా ఇల్లు చేరాడో వేగంగా కొట్టుకుంటూనే వున్నాయి. ఎలా ఇల్లు చేరాడో తెలియదు. అమాంతం నాయనమ్మని కౌగిలించుకొని భోరున ఏడ్చాడు.

ఏం జరిగిందో అర్థంకాక ఏమైంది బిడ్డా అంటూ గుండెలకు హత్తుకుంటూ అనునయిస్తుంటే మెల్లగా ఆ దృశ్యం గురించి చెప్పాడు.

అమ్మని పిలిచింది. ఆంజనేయస్వామి విభూతి పెట్టింది. తలకింద కొంచెం దాచింది. రాత్రంతా తన పక్కనే పడుకొని జోకొడుతూనేవుంది. 'అయ్యో నా తండ్రీ ఆ పట్టాల మీదుగా ఎందుకొచ్చార్రా.... పెద్దవాళ్లకే కళ్లు తిరుగుతాయి. ఇంకానయం పిల్లాడికి భయంతో గుండాగలేదు. భగవంతుడా నా పిల్లాడ్ని రక్షించు' అంటూ మొక్కుకుంది.

తెల్లవారింది.....

జ్వరం .నూటా మూడు డిగ్రీలు. శరీరం పేలిపోతుందా అన్నట్లు..... మెల్లగా కళ్లు తెరుస్తుంటే వినిపించాయా మాటలు.......

ఎవరా మహాతల్లి.. అప్పుడే రైలుకింద పడి చావాలా... నా రాజబాబు అప్పుడే ఆ తల్లిని చూడాలా...

నాలుగు రోజుల తర్వాత నాయనమ్మని అడిగిన ప్రశ్న ఇంకా గుర్తుంది.

" నాయనమ్మా ఆ అమ్మాయికి అబ్బాయిలు లేరా ?"

ఒక్కసారిగా దగ్గరికి లాక్కుంటూ అంది

" రాజబాబూ నువ్వా విషయం మరిచిపోవాలి "

" మీరు ఇలా ఆలోచిస్తుంటే నిద్రెలా పడుతుంది ? కొన్ని కొన్ని విషయాలు మర్చిపోవాలి "

కెవ్వున కేకవెయ్యబోయి చివరిక్షణంలో నిగ్రహించుకున్నాడు. రుక్మిణి . ఎప్పుడు నిద్రలేచిందో తెలియదు. ఆవలిస్తూ అందా మాటల్ని.

****

చూడు రాజయ్యా ... నువ్వు మారాలి ఇంత సున్నితంగా వుంటే ఈ ప్రపంచంలో బతకటం చాలా కష్టం " అన్నాడు సీనియర్

. నాకు శెలవు కావాలి సర్. నేను కొంతకాలంపాటు ఎక్కడికైనా వెళ్లి రావాలనుకుంటున్నాను " అన్నాడు రాజయ్య

ఎక్కడికి వెళ్తావ్ ?"

" నాకు ప్రశాంతతత కావాలి. ఆలోచనలన్నింటికీ ధూరంగా పారిపోవాలి "

" అదెలా కుదురుతుందిరా మగడా. శరీరాన్ని ఎక్కడికైనా పంపించగులవుగాని ఆలోచనల్ని ఎక్కడికి పంపిస్తావ్. అవి నీ వెంటే వంటాయ్ "

" నన్ను అర్థం చేసుకోండి " ప్రాధేయపడ్డాడు రాజయ్య

" నేను అర్థం చేసుకుంటే వుపయోగంలేదు. అయ్యగారు అర్థం చేసుకోవాలి. ఎవరికీ లీవ్ ఇవ్వనంటున్నాడు."

" అలాకాదు సార్. ఇక్కడుంటే నాకు పిచ్చెక్కేలావుంది. నాకు ఏదో మార్గం చూపించండి "

" రాజయ్యా మనకుంది ఒకే మార్గం. సిక్ చెయ్యి "

" డాక్టర్‌గారేమంటారో "

" ఏమన్నా అంటే ఓ వంద కొట్టు రాజయ్యా. అది కూడా నేను చెప్పాలా " అన్నాడు

రాజయ్య వెంటనే డాక్టర్‌ని కలుసుకున్నాడు. పది నిముషాల్లో పనయిపోయింది.

" ఏమయ్యా ముందుగా చెప్పకుండా సిక్ చేస్తావా ?" అన్నాడు యస్.ఐ

" నా ఆరోగ్యం బాగుండ లేదు సార్ "

" ఆ సంగతి నాకు తెలుసు లేవయ్యా "

" నా మనసు బాగుండలేదు సార్. మీరు లీవ్ ఇప్పించండి "

ఆ మాటలు అంటానికి ధైర్యం ఎలా వచ్చిందో తెలియదు. ఆయన రాజయ్య ముఖంలోకి సూటిగా చూశాడు. కొద్ది క్షణాలు ఆలోచించాక అన్నాడాయన

" సరే. లీవ్ మాత్రం పెంచబాకు "

తలూపాడు రాజయ్య

స్టేషన్‌నుండి సరాసరి ఇంటికొచ్చాడు. రుక్మిణి ఆశ్చరంగా చూసింది

" వెంటనే బట్టలు సర్దు " అన్నాడు

" దేనికి " అంది

" ఊరెల్దాం "

" ఏ ఊరు ? "

" నువ్వు మీ ఊరు వెళ్లు. నేను ఆఫీస్ పనిమీద వారం రోజులు మద్రాసు వెళ్లాలి. నేను అటునుండి సరాసరి నీ దగ్గరకి వస్తాను. ఇద్దరం కలసి వద్దాం " అన్నాడు

" నిజంగా మద్రాసుకేనా ? "

" ఇంక నాకు చెరుత్తుకొస్తుంది " అన్నాడు రాజయ్య



కోపంగా

" అది కాదండి. మద్రాసులో మంచి డాక్టర్లున్నారంట. మనిద్దరం వెళ్లి పరీక్ష చేయించుకుందామని "

రాజయ్య ఓ క్షణం మాట్లాడలేకపోయాడు.

" అదిప్పుడు కాదు "

" ఆఫీస్ పని కదా . అన్నీ కలిసొస్తాయి "

" చూడు రుక్మిణీ . మనకు పిల్లలు పుట్టాలని రాసుంటే పుడతారు. లేకపోతే లేదు. సరేనా ? "

" మీకేం మగవాళ్లు. అలానే అంటారు. పిల్లలు పుట్టకపోతే ఆ బాధ ఎలా వుంటుందో ఆడవాళ్లకి తెలుస్తుంది. "

" ఆ విషయమే చెబుతున్నా . ముందు ఆ డాక్టర్‌నుండి అప్పాయింట్‌మెంట్ తీసుకోవాలి. అప్పుడుగానీ కుదరదు. ముందు బట్టలు సర్దు. "

" ఆ విషయమే చెబుతున్నా. ముందు ఆ డాక్టర్‌నుండి అప్పాయింట్‌మెంట్ తీసుకోవాలి. అప్పుడుగానీ కుదరదు. ముందు బట్టలు సర్దు."

" ఏం సర్దమంటారు ?" అంది

"బట్టలని చెబుతున్నాగా " అరిచాడు

" మనిషి తగాదాకి కూర్చున్నట్లయింది. మీ డ్రెస్‌లు కూడా సర్దాలా మామూలు బట్టలా అని అడుగుతున్నాను"

" మామూలు బట్టలే "

" ఆ సంగతి ముందే చెప్పొచ్చు కదా " అని గొణుగుతూ సర్దింది .బ్యాగ్ ఓ పక్కనుంచాక " భోంచేయరా " అంది

" లేదు. నేను వెంటనే బయలుదేరాలి " అని బ్యాగ్ అందుకుని ముందుకు నడిచాడు. అంతలోనే ఏదో గుర్తుకువచ్చి వెనక్కి వచ్చి భార్య చేతిలో అయిదు వందలుంచాడు.

బయటకొచ్చాడు. రిక్షా ఎక్కి బస్టాండ్‌కి వెళ్లాడు. అప్పుడు మామూలు ప్రపంచంలోకి వచ్చాడు. ఇంతకూ ఎక్కడికి వెళ్లాలి అనుకున్నాడు. ఎక్కడికి వెళ్లాలో అర్థం కాలేదు. కొద్దిసేపు తీవ్రంగా ఆలోచించాక గుర్తుకొచ్చాడా మిత్రుడు. ఎప్పుడో ఎవరో చెప్పారు. అతను ఫలానాచోట పనిచేస్తున్నాడని. ఇప్పుడతను అక్కడుంటాడా అనే అనుమానం వచ్చింది. అయినా ప్రయత్నం చేసి చూద్దాం అనుకున్నాడు.

****

ఎలా అయితేనేం

మిత్రుడి ఇల్లు వెతుక్కుంటూ వెళ్లాడు. ఇంటికి తాళం కప్ప వేలాడుతోంది. ఎంతో నిరాశ కలిగింది. ఏం చేయాలో అర్థం కాలేదు. పక్కింటి వారిని అడిగాడు.

" లక్ష్మీపతిగారు ఎక్కడికి వెళ్ళారో తెలుసాండి "

" ఆయన్ని ఎవరో పిలిస్తే వెళ్ళారనుకుంటా. రేపు తప్పకుండా వస్తారు."

" మీరెవరో చెబితే వారికి చెబుతాం " అందామె

" ఆయన ఫ్రెండ్‌ని. నా పేరు రాజయ్య . రేపు వచ్చి కులుసుకుంటానని చెప్పండి " అన్నాడు

ఆమె తలూపింది.

రాజయ్య లాడ్జిలో ఓ గది తీసుకుని స్నానం చేశాక కిందకు వచ్చాడు. కొంతమందిని వాకబు చేస్తే ఆ వూర్లో చూడదగిన విశేషాల్లో 'ఏరు' ఒకటని చెప్పారు. అటు నడిచాడు. పేరుకి ఏరేగాని నీళ్లు కనిపించలేదు. సన్నటి పాయ ద్వారా నీళ్లు ప్రవహిస్తున్నాయి. మిగతా భాగమంతా ఇసుక. ఓ గట్టు పొడుగునా చెట్లు..... రెండో గట్టు మీద తారురోడ్డు.

రాజయ్య ఇసుకలో నడుచుకుంటూ వెళ్లాడు. చల్లటిగాలి శరీరాన్ని తాకుతోంది. చిన్న చిన్న పిట్టలు ఏటి మీదుగా ఎగురుతూ కనిపించాయి. అలా కొంత దూరం నడిచి ఓ చోట కూర్చుండి పోయాడు. గులకరాళ్లు ఏరి నీటి ప్రవాహంలోకి విసురుతూ కొద్దిసేపు గడిపాడు. అప్పుడే ఓ కుర్రాడు బర్రెలు తోలుకెల్తూ కనిపించాడు.

" బాబూ " అని పిలిచాడు

అతను దగ్గరకొచ్చాడు

" ఈ ఏరు గొప్పతనం ఏమిటి ? " అన్నాడు

ముందా ప్రశ్న అర్థంకానట్టు చూశాడు. తర్వాత హుషారుగా చెప్పాడు.

" ఇదిట్టా కనిపిస్తుందిగాని వానాకాలం చూడాలండి. ఇదిగో ఇంతెత్తున నీళ్లొస్తాయి. ఇదివరకు అదిగో ఆ గట్టు దాకా వుండేదాండి. మొన్న రెండేళ్ల క్రితం ఆ గట్టును కోసేసిందండి. నాలుగయిదు రోజులు మా కంటిమీద కునుకు లేదంటే నమ్మండి "

" అయితే దీని గొప్ప ఇదన్నమాట "

" అదేంటండి ఆ మాటన్నారు. ఎంతమందికీ ఏరు కూడెడతందండి. రోజుకి ఎన్ని బళ్లు ఇసుక తోలుకు పోతారనుకున్నారు. జనం సాయంకాలం అయ్యేసరికి గుంపులుగా వస్తారండి. ఒక్క వర్షాకాలం భయవండి. జాగ్రత్తగా లేకపోతే కొంపలు కూల్చేత్తదండి. అది కూడా దాని తప్పు కాదండి. ఏటికేటన్నా నోరుంటందండి. మడుసులే దుర్మార్గమైపోయాక ఏటిదేవుందండి. అది గట్టు లేసుకుంటే వొద్దిగ్గాఉంటదండి. లేకపోతే కోసేసి పోతదండి.

" నేనెల్తానండి." అనేసి వెళ్లిపోయాడు.

రాజయ్యకి నోటమాట రాలేదు. ఏరుని ఆసాంతం పరిశీలించి చూశాడు. ఇసుక గుట్టల నడుమ బురద కనిపించింది. ప్రవహిస్తున్న నీటిలో కాలుష్యం కనిపిస్తోంది. ప్రపంచంలో ప్రతిదీ ధ్వంసమౌతున్న దానిలా వుంది.

ఇంతకీ ఏరు ఎలా వచ్చింది ?

మనిషి ఎలా వచ్చాడు ? ఎందుకు వచ్చాడు ?నాయనమ్మ మెల్లగా ముందుకొచ్చింది.

" ఎన్నిసార్లు చెప్పన్రా రాజాబాబు. మనిషి బతకటానికొచ్చాడు "

" బతకటం ఎందుకు ?"

" పుట్టాం కాబట్టి "

" మరి చచ్చిపోవటం ఎందుకు ?"

" అదీ అంతే. మనిషి పుట్టేది బతికినంతకాలం బతికి చచ్చిపోవటానికి "

" అంతేనా ?"

" అంతే. అందుకే ఈ తిప్పలన్నీ "

" మరా అమ్మాయి రైలు కింద ఎందుకు పడింది ?"

" ఎందుకు పడుద్ది. బతకలేక పడుద్ది. ఏ మగాడన్నా మోసం చేస్తే పడుద్ది. తింటానికి తిండి లేకపోతే పడుద్ది. ఎందుకు పడుద్దంటే లక్ష కారణాలు"

" మరి పిల్లలో "

" అలాంటి వారికి పిల్లలు పుట్టకూడదు "

" ఎందుకు నాయనమ్మా ?"

" మరి వాళ్లంతా అన్నమో రామచంద్రా అని ఏడుస్తారు . రైలు కిందపడేప్పుడు ఆ తల్లికా ఆలోచనొచ్చిందా ?'

" మరేం చెయ్యాలమ్మా ?"

" రాజబాబూ... భగవంతుడు నీకు వూపిరూది భూలోకానికి పంపించాడు. నీకు కష్టమొచ్చింది. రోగవొచ్చింది. అన్యాయం జరిగింది. అయినా కూడా బతకాల. అడుక్క తిని బతుకు. దొంగతనం చేసి బతుకు. చివరాకరికి వ్యభిచారం చేసయినా బతుకు. కొట్లాడి బతుకు అంతేగాని నిండు ప్రాణాన్ని బలివ్వటం మాత్రం చాలా తప్పు."

" అంతేనంటావా నాయనమ్మా "

" ఏమో రాజబాబు. నాకు తెలిసింది నేను చెప్పా.

ఎక్కడినుండో కోయిల కూత వినిపించింది

నానమ్మ బతికున్నంత కాలం ఎన్నో జీవిత సత్యాలు చెప్పింది. చివరి కాలంలో మంచంలో తీసుకుంటున్నప్పుడు మాత్రం ఆమె బాధను చూడలేక " భగవంతుడా నాయనమ్మను తీసుకుపో " అని ప్రార్థించేవాడు.

తుది క్షణం వరకూ ఆమె బతకటం కోసం పెనుగులాడింది. ' రాజయ్య' గానే రాజబాబు మిగిలాడు.

నాయనమ్మ నూరిపోసిన ధైర్యమంతా ఏమైపోయిందో అర్థం కాలేదు.అసలు పెళ్లి చేసుకోకూడదనుకున్నాడు. అది తన చేతిలో లేకుండా పోయింది. పిల్లలు పుట్టకుండా ఉంటేనో అనిపించింది.

అదొక్కటే తన ప్రమేయం లేకుండానే ఇప్పటివరకూ నిజం అయి కూర్చుంది.

చీకట్లు ముసురుకుంటున్నాయి. ఇంత నిర్మానుష్యమైన చోటులో ఒంటరిగా తనున్నానే భావన అతన్ని కుదిపేసింది. లాడ్జి దిశకు వడివడిగా నడిచాడు.

****

గదిలో ట్యూబ్‌లైట్ వెలుగుతోంది. నిద్రరాక అటూ ఇటూ పొర్లుతున్నాడు. అనవసరంగా ఏటి దగ్గరకెళ్లాను. ఏ ఆంజనేయస్వామి గుడికో వెళ్లుంటే బాగుండేదనుకున్నాడు.

ఎవరో తలుపు తట్టినట్లనిపించింది. పక్కవారి తలుపు అయుంటుంది అనుకున్నాడు.

తిరిగి తులుపు మీద చప్పుడు. లక్ష్మీపతి అయుంటాడా ? లక్ష్మీపతికి తనిక్కడున్నాడని ఎలా తెలుస్తుంది? మరయితే ఇంకెవరు ? పోలీసులా?

తలుపులు దడదడలాడ్తున్నాయి. రాజయ్యలేచాడు. తలుపు తెరిచాడు. ఎదురుగా ఓ మనిషి కనిపించాడు.

" ఎవరు కావాలి సార్ " అన్నాడు రాజయ్య

" నా రూమ్‌లోకి ఎప్పుడొచ్చారు " అన్నాడతను

మనిషి తాగి వున్నట్లు అర్థమైంది. అందుకే మెల్లగా చెప్పాడు

" ఇది నా రూమ్. మీ రూం నెంబరెంత ?"

" నూటిరవై ఒకటి ?"

" ఇది నూట పన్నెండు "

" అలాగా. రూమ్‌లో లైట్‌వేసుంది. ఏం చేస్తున్నారు. చదువుకుంటున్నారా?"

" లేదు "

అతను రాజయ్య కళ్లలోకి తీక్షణంగా చూశాడు. అతని కళ్లలో రక్తపు జీరలు కనిపిస్తున్నాయి. రాజయ్యకెందుకో భయం కలిగింది.

" లైట్ లేకపోతే నిద్ర పట్టదా ?"

తలూపాడు రాజయ్య

అంతే కొందరి కంతే. మనకి మందు లేకపోతే నిద్రపట్టదు. కొంతమందికి ఎవరికొంపన్నా కూల్చందే నిద్రపట్టదు. నీకు నారాయణగాడు తెలుసుగా. వాడేం చేశాడో తెలుసా ? నా పొట్టమీద కొట్టాడు. నీకు చెబుతున్నా నారాయణగాడిని మై నో ఛోదుంగా. ఈ బొడ్లో చాకుంది . రెండే పోట్లు.ఫినిష్ కొడుకు. ఎవరికీ చెప్పబాకండి . మా రూమ్ నూట పన్నెండు కదూ "

"కాదు నూటిరవై ఒకటి "

" థ్యాంక్యూ. ఒకటడగుతా చెప్పు "

రాజయ్య మాట్లాడలేదు

" నీ పొట్టమీద నేను కొట్టానయ్యా. నా పొట్టమీద నువ్వుకొట్టడం తప్పా ? రైటా? రాజయ్య మాట్లాడకుండా నిలబడ్డాడు

అతను మరింత తీక్షణంగా చూసి అన్నాడు

" నువ్వు చెప్పనంత మాత్రాన నారాయణగాడిని వదులుతాననుకోకు. తలుపేసుకో" అంటూ ముందుకు నడిచాడు.

అతన్ని చూస్తూ నిలబడ్డాడు కొద్దిసేపు. లైటు వేసుంటే తిరిగొచ్చి ఇలానే మాట్లాడుతాడా అనిపించింది. లైటు తీయటానికి మనసు అంగీకరించటంలేదు. తులపులు మూసి మంచం మీదకు చేరాడు.

అప్పుడు గుర్తొచ్చాడు కోటేసు !

వాడినే కోట్లు అంటారు. మొదటిసారి హెడ్‌తో కలిసి టీ బంకులో 'చాయ్' తాగుతూ మాట్లాడుతున్నప్పుడు వచ్చాడు. ' నమస్కారం సార్ ' అన్నాడు. 'రారా కోట్లు. ఏంటి కనిపించటం మానేశావ్' అన్నాడు. అతను నవ్వి ఏదో అన్నాడు. ఆ తర్వాత పక్కకెళ్లి వాడితో ఏదో మాట్లాడివచ్చాడు.

ఇరవై అయిదు సంవత్సరాలలోపువుంటుంది వయసు. మనిషినల్లగా ఉన్నాడు. జుట్టు ఇంకా నిగనిగలాడుతోంది. అందులోనూ స్టెప్ కటింగ్. బాగా ఆవదం రాస్తాడేమో మనిషి దగ్గరకు రాగానే అదో రకమైన వాసన.చొక్కా చేతులదాకా మడిచాడు. పాంటు బిగుతుగా ఉంది. 'హెడ్డు' తిరిగొచ్చాకా అన్నాడు.

" కొటిగాడు చాకులాంటోడు"

" ఏం చేస్తాడు ?" అన్నాడు రాజయ్య

" మనకీ ఉద్యోగాలున్నాయంటే కారణం ఆడే " అన్నాడు

రాజయ్యకి అర్థంకాలేదు.

" నీతో ఇదే చావు. కోటిగాడు చూడు. మాట చెబితే చిటికెలో అల్లుకుపోతాడు. మనిషి నలుపనేగాని ఆడి ముఖంలో కళుంది. చూస్తావుండు అదేదో సిన్మాలో బూట్ పాలిష్ కుర్రాడు రింగ్ లీడరయినట్లు ఈడు పైకెల్లి పోతాడు."

రాజయ్యకు అప్పటికీ విషయం అర్థం కాలేదు.

ఆ తర్వాత ' హెడ్డు' చాలా విషయాలు చెప్పేడు.

కోటిగాడు పదారేళ్ల వయసు దగ్గర్నుండి రైల్వే పోలీసులందరికీ పరిచయం. ముందు ముందు వ్యాగన్లలో బొగ్గు మూటల్లోకి ఎత్తుకుని పోయేవాడు ఆటిని ఇంటింటికీ తిరిగి అమ్ముకునేవాడు. కొంతకాలం బ్లాకులో సిన్మాటిక్కట్లు అమ్మాడుగానీ ఆ పనెందుకో నచ్చలేదు. తిరిగి ప్లాట్‌ఫాం మీదికొచ్చాడు. అందరితో పరిచయాలు పెరిగిపోయాయి. వాడు కొద్దికాలానికి ఏ స్థితికి చేరుకున్నాడంటే ....

" అరే కోటిగా బాయిలర్‌కి బొగ్గు లేదురా. ఓ బస్తా ఇంటి దగ్గర వేసిరా " అనటం మొదలు పెట్టారు.

వ్యాగన్ చూడగానే అందులో ఏముందో వాడికి తెలిసిపోతుంది. ఒక్కోసారి 'సంత్రాలు' గుట్టలుగా వస్తాయి. ఇంక అందరికీ పండగే పండగ. బియ్యం బస్తాలు స్టేషన్లో అన్‌లోడ్ అవుతున్నప్పుడు కిందపడిన బియ్యం ఏరుకుంటానికి చాలా మంది పోటీలు పడుతుంటారు. ఒకప్పుడు కొటిగాడు కూడా అలా ఓ చిన్న బొచ్చెపట్టుకు నిలబడ్డవాడే. దుమ్మూ దుగారం, ఇంకా నానా బీభత్సం నడుమ రాలిపోయిన ఆ గింజలకోసం మహాపోరాటం చేస్తారు. వాళ్లందరినీ జాలిగా చూసేవాడు కోటిగాడు

ఒక్కోసారి కోపం వచ్చేది. అందర్నీ దూరంగా తరుముకుంటూ పోయేవాడు. వాళ్లుకూడా దూరంగా పారిపోయి అక్కడి నుండి అడిగేవారు.

అందరినీ దగ్గరకు రమ్మని పిలిచేవాడు.

" ఉచ్చగుంటలో చేపలు పడితే మనకేటి మిగులుద్దే. రాలిపోయిన నాలుగ్గింజలకోసం ఇంతమంది కొట్టుకు చావాలా . అసలే ఆళ్లు లెక్క తేలక ఛస్తున్నారు. మీరంతా ఇక్కడే వుండండి. నేను తలోకొంచె బియ్యమిస్తా " అనేసి ఓ అరగంట తర్వాత గోతంలో బియ్యంతో వచ్చేవాడు. తలా కొంచెం అందరికీ పంచి ఇంక ఈ ప్రాంతాల్లో వుంటేమాత్రం చంపేస్తానని బెదిరించేవాడు.

## 'సంగీత' ప్రేమ

గతంలో మిస్ ఇండియాగా. తర్వాత మోడల్‌గా, ఆ తర్వాత సినీనటిగా ఇలా రూపాంతరం చెందుతూ వచ్చిన సంగీతా బ్రిజ్‌లానీ, నిజ జీవితంలో మటుకు ప్రేమికురాలి పాత్రేను బాగా ఇష్టపడుతున్నట్టుంది. గతంలో సల్మాన్‌ఖాన్‌తో పీకలలోతు ప్రేమలో కూరుకుపోయిన ఈ ప్రేమపక్షి మనసు ఇప్పుడు ఎందుకో మారినట్టుంది. ఇందులో సల్మాన్ తప్పు చాలానే వుందంటోంది. అంతం



త మాత్రంగానే సినిమా అవకాశాలు వస్తుండటంతో మనసు చెదిరిన సంగీతకు భారత జట్టు కెప్టెన్ ఒకరు బోయ్‌ఫ్రెండ్‌గా మారాడు. వీరిద్దరూ చెట్టాపట్టాలేసుకుని తిరుగుతునట్టు వార్తలొస్తున్నాయి. ఇటీవలే వీరిద్దరు కలసి వెళుతుంటే ఫోటోలు తీశాడొక ఫోటోగ్రాఫర్.ఒళ్లు మండిన ఆ క్రికెట్ కెప్టెన్ అతణ్ణి బెదిరించి, రీల్‌ను లాగేసుకున్నాడు. సంగీతా సైతం అతణ్ణి ఎడాపెడా తిట్టిపోసిందట. 'ఎవరి ప్రైవేట్ గొడవలు వారివి అని' ఆ జంట, 'మరి పబ్లిక్ ఫిగర్లు కదా' అని ఫోటోగ్రాఫర్ తగవు లాడుకున్నారు. తర్వాత 'సారీ'లతో రాజీ కుదిరిందనుకోండి.

తసేపు గడిపాడో రాజయ్యకి తెలీదు

****

వేడి నీళ్లతో స్నానం చేశాడు.

హోటల్‌కి వెళ్ళి టిఫిన్ చేశాడు. లక్ష్మీపతి ఇంటికి బయలు దేరాడు.

పిలవగానే ముందు లక్ష్మీపతి భార్య బయటికొచ్చింది.

" లక్ష్మీపతిగారున్నారా ?"

" స్నానం చేస్తున్నారు. కూర్చోండి " అని లోపలకు వెళ్లింది. గదినిండా పుస్తకాలు కనిపించాయి.

ఓ మూలగా చిన్న చెక్క బల్ల కనిపించింది. దానిమీదో డైరీ.బల్లమీద కూడా పుస్తకాలున్నాయి. వాటికేసి చూస్తుండగా వచ్చాడు లక్ష్మీపతి.

" ఎవరూ..." అంటుండగానే కళ్లు పెద్దవయ్యాయి.

" నేను రాజయ్యని"

" అవును . ఆ నడుమ రమేష్ చెప్పాడు. నువ్వు రైల్వేస్‌లో కదూ పని చేస్తున్నావ్"

" అవును " అన్నాడు

" ఇదిగో దేవీ ఇలారా. తనెవరో కాదు. నాచిన్ననాటి మిత్రుడు రాజయ్య " అన్నాడు.

ఆమె నవ్వుతూ చేతులు జోడించి కాఫీ తెస్తానంటూ వెళ్లింది.

" ఎప్పుడు రావటం ?"

" నిన్ననే వచ్చాను. లేవని చెప్పారు. ఈ రోజు వస్తావన్నారు. అందుకే ఉదయం వచ్చాను. "

" అలాగా. ఆఫీస్ పనిమీదా రావటం "

" కాదు . మిమ్మల్ని చూడాలనే వచ్చాను "

లక్ష్మీపతి కళ్లు ఆశ్చర్యంతో కొద్ది క్షణాలు మెరిశాయి

" మరైతే ఎక్కడ దిగావ్ "

" లాడ్జిలో "

" అరరే. మనం బయలుదేరి వెళ్లి ఖాళీ చేద్దాం. అటునుండి మా ఆఫీస్‌కి వెళ్లి శెలవు పెడదాం. తర్వాత ఏం చేయాలో ఆలోచించుకుందాం. సరేనా ?"

రాజయ్య తలూపాడు

" మీలో పెద్ద మార్పు లేదు " అన్నాడు లక్ష్మీపతి

" మీరు మాత్రం గడ్డం పెంచారు"

" అసలు విషయం ఏమిటంటే గడ్డం చేయటానికి బద్ధకం. రెండోది దీని మూలంగా నాకు కొన్ని ప్రత్యేక గౌరవాలు లభిస్తున్నాయి " అని నవ్వాడు

కాఫీ తాగాక ఇద్దరూ వెళ్లి లాడ్జి ఖాళీ చేశారు.

ఆ తర్వాత ఆఫీస్‌కి వెళ్లి లీవ్ పెట్టారు.

" ఇప్పుడు చెప్పు రాజయ్యా... ఏం చేద్దాం " అన్నాడు

" మీరే చెప్పాలి "

" ముందు నువ్వు నన్ను మీరు అనటం ఆపేయ్. తర్వాత ఏం చేస్తే బాగుంటుంది. కబుర్లు చెప్పుకుందామా " అన్నాడు

" మీరూ.. అదే నువ్వు కథలు రాస్తావని విన్నాను "

" ఆс ఏదో అప్పుడప్పుడు" అన్నాడు లక్ష్మీపతి

" నేనయితే చదవలేదు. నీకథలే కాదు. అసలు పుస్తకం చదివే అలవాటే పోయింది." అన్నాడు రాజయ్య

" నీకే కాదు. చాలా మందికి పోయింది. ఇంతకీ ఉద్యోగం ఎలా వుంది? ఆ సంగతి చెప్పు"

" పోలీసుల ఉద్యోగాల గురించి అడుగు. మీరు మంచి కథ రాసుకుంటానంటే ఓ కథ చెబుతా "

" కథా.. " అన్నాడు లక్ష్మీపతి

" అవును . చాలా ఇంటరెస్టింగ్‌గా ఉంటుంది. ఆ కథ రాస్తారా " అన్నాడు

" చూద్దాం. ముందు నేను వినాలి. అది రాయాలని నాకు అనిపించాలి. అయినా చాలా కాలం తర్వాత కలుసుకున్నాం. చిన్ననాటి విషయాలు మాట్లాడుకోవచ్చుకదా " అన్నాడు లక్ష్మీపతి

మధ్యలో అవికూడా చెప్పుకోవచ్చు.దాందేముంది. " అన్నాడు రాజయ్య

" సరే. ముందు మనం ప్రశాంతకరమైన చోటు వెతుక్కోవాలి" అన్నాడు లక్ష్మీపతి

****

కథ ఆరంబించేముందు రాజయ్య లక్ష్మీపతితో

" ఇది మా కొలీగ్ అనుభవం. అతను నాకు ఎంతో బాధతో ఈ విషయం చెప్పాడు. కథ సాంతం విన్నాక నిర్మొహమాటంగా నీ అభిప్రాయం చెప్పు"

" అంటే ఇది జరిగిన కథా ?"

" అవును " అన్నాడు రాజయ్య

" సరే మొదలుపెట్టు "

" ఇంకో రిక్వెస్ట్. ఈ కథంతా విన్నాక నువ్వు చేయాల్సిన పని ఇంకోటుంది. అది మా కొలీగ్‌ని ఏమైనా అనేముందు అతన్ని అర్థం చేసుకునే ప్రయత్నం చెయ్యి "

" సరే కానివ్వు " అన్నాడు

రాజయ్య ఆరింభించాడు

****

" కోటేశూ ఎంతకాలం కందిపప్పు, రొయ్యలూ, చేపల్తో కాలం గడుస్తుంది. ఓ సారి అయ్యగార్తో మాట్లాడకూడదూ " అన్నాడో పోలీస్

" నేనా ?"

" అవును నువ్వే. అయ్యగారు మధ్యాహ్నం భోంచేసి పాన్ వేసుకుని వస్తారు. అప్పుడైతే ఎవరూ ఉండరు"

" ఏం మాట్లాడాలండి అయ్యగారికి కోపం వచ్చుద్దేమో "

" నీకెందుకు. నువ్వు కలువ్ "

కోటేశు అలానే మరుసటి రోజు వెళ్ళి కలిశాడు. ఆ సమయంలో యస్.ఐ ఓ పుల్ల తీసుకుని పళ్లు కెలుక్కుంటున్నాడు.

" దండాలు సారూ "

" రారా కోటేశూ భోజనమైందా ?"

" ఆс ఏం భోజనం లెండి " అన్నాడు

" అదేంటిరా "

" కూరలో నీచులేందే అది భోజనమెట్టా అవుద్దండి " అన్నాడు

నిజమే. అయినా నీ చెయ్యి పడితే చాలు వ్యాగన్లు గజగజలాడిపోతాయి "

" అంతమాటనబాకండి. మీ అందరి కళ్లముందు పెరిగినోడ్ని "

" అది సరేరా. ఖర్చులు బాగా పెరిగిపోలా ?"

" ఎందుకు పెరగలేదు సారూ "

" మరేం సరిపోతన్నాయి ?"

" ఏం చెయ్యమంటారు సార్రూ. ఉన్న రోజు పండగ లేని రోజు పస్తు. అలవాటేగా "

" నీ అలవాటు సరే. మాకు అలవాటు చేసి చంపుతున్నావ్‌కదా "

" నేనేం చేశాసారూ "

" పిల్లలు పెద్దాళ్లవుతున్నారు కోటేశూ " అన్నాడు

తలూపాడు కోటేశు

" అమ్మాయి పెద్దదైందిరా. ఇంక చూడు ఇంట్లో నన్ను బతకనియ్యటం లేదు. బంగారం కావాలి. ఇప్పుడు చేయించకపోతే ఇంకెప్పుడు చేయిస్తాం అంటోందమ్మగారు. ఇంకో ఆడపిల్లుంది. దానిగోల దానిది. అయినా మా జీతాల్తో తిండికి రాదు. అమ్మాయి పెళ్లి చెయ్యగలమా ?"

" అదెట్టాకుదురుద్దండి " అన్నాడు కోటేశు

" మరి పిల్లాడు చదువుకొచ్చాడు. ఆడేమో ఇంజనీరయిపోతానంటున్నాడు. వద్దురా నువ్వు కూడా రైలు పట్టాలకి కాపలా పడుండు అనలేం కదరా "

" అవునండి "

" మరింజనీరవ్వాలంటే నా దగ్గర మెషినుందా కోటేశూ. ఉల్లిపాయల్లో, గోధుమల్లో మనం మిగిల్చేదంతా ఆల్లకి డోనేషన్లు కట్టాలి. అందుకని ఏదోటి చేసెయ్యాలనుకుంటున్నా. "

" మరేదొకటి చేసెయ్యండి " అన్నాడు కోటేశు

" ఏదొకటి చేసేయ్యాలంటే నాతోటవుద్దా. నీలాంటోడు చెయ్యికలపాలకదా "

కోటేశు చెవి దగ్గరికి వంగి రహస్యంగా చెప్పాడు

" కోటేశూ. నీ గ్రేడు పెంచుతున్నా "

" అయ్య బాబోయ్ "

" అవును . ఇకనుండి స్టీల్ దొంగవి. అంటే పెద్ద పెద్ద రాడ్లు వస్తుంటాయి చూశావా. వాటిని ఈడ్చి బయట పారెయ్యాలి "

కోటేశు నోరు తెరిచాడు

" ఏంట్రా భయపడిపోతన్నావా ?"

" మీరందరూవుంటే నాకు భయమేంటి సారూ "

" నోరు తెరిస్తేనూ "

" నేను కిందకీడుస్తా. దాన్నెవరు అమ్మాలి. ఎవడు కొనాలి "

యస్.ఐ. బిగ్గరగా నవ్వాడు


" ఈ ఊరు గొడ్డుపోయిందనుకున్నావేంటి. బొగ్గులమ్మలేదా... బియ్యం అమ్మ లేదా... ఇప్పుడు స్టీలు రాడ్లు అమ్ముతావ్ "

కోటేశుకి నోటంట మాట రాలేదు

ఇదంతా పెద్ద ప్రమాదంగా కనిపిస్తోంది. చిన్న చిన్న సరుకులైతే పెద్దగా పట్టించుకోరు . వాటిని దొంగతనమూ చేయటమూ సులభమే. తిరిగి అమ్మటమూ తేలికే. కానీ ఇదంతా పెద్ద గూడుపుఠాణిలా కినిపించింది.

" మేమందరమూ లేమా " అన్నారు మిగతావారు కూడా

" ఆ కొడుకుల్ని నమ్మటానికి లేదు. సగానికి సగం ఇస్తారు " అన్నాడు



## సీమ కెగిసిన ప్రేమ

'హేపీ న్యూ ఇయర్' అని మనసారా చెప్పడానికి మనసైన మనిషి చెంతనుంటే ఎంత బావుంటుంది? అలా అనుకుందేమో జుహూ తన ప్రేమికుడు జయ్‌ను తీసుకుని గగనసీమల తేలి, దేశాలను దాటింది. ఎంచక్కా ఈ జంట జూహీచావ్లా, జయ్‌లు కలసి లండన్ మహానగరానికి చేరుకుని కొత్త సంవత్సరాన్ని స్వాగతించారు.

"జాయ్ చాలా మంచిమనిషి. నన్ను సరిగ్గా అర్థం చేసుకున్న వ్యక్తి. మేమిద్దరం త్వరలో పెళ్లి చేసుకుంటాం" అని కూడా ప్రకటించింది జూహీచావ్లా. 'పోన్లే పాపం! మాధురీతో ఎంతగా పోటీపడినా 'స్టార్‌డమ్' ఇప్పట్లో ఒళ్లో వచ్చి వాలేలాలేదు. పుణ్యకాలం కాస్తా గడిచిపోకముందే ప్రేమరాగం పాడుకోవటమే బెటర్ 'అని జూహీ సానుభూతి పరులు గుసగుసలాడుకుంటున్నారు కూడా.

" అదేం సమస్య అనిపించలేదు ఎవరికీ. మొదటిసారి అర్ధరాత్రి స్టేషన్‌కి మూడుకిలోమీటర్లక దూరంలో రెండు రాడ్లు మాత్రం లాగగలిగాడు. వాటిని టౌన్లోకి తీసుకెళ్లి అమ్మాడు. వాళ్లు ఇచ్చిన డబ్బుని జాగ్రత్తగా తీసుకొచ్చి అయ్యగారికిచ్చాడు.

వాటిని లెక్కపెడుతున్నప్పుడు ఆ కళ్లలో సంతోషాన్ని నిశ్శబ్దంగా గమనించాడు. అంతా అయిపోయాక రెండు కాగితాలు తీసి అందించాడు. కొటేశు కళ్లలో ఎలాంటి భావం కనిపించలేదు.

అతనికెందుకో అనుమానం వచ్చి కోటేశు ముఖంలోకి చూశాడు.

" ఇయన్నీ నాయనుకుంటున్నావా ?" అని నవ్వాడు

అయినా కోటేశు నవ్వలేదు.

" పై నుంచి కిందదాకా ఎవడి వాటాలు వాడి కివ్వాలి. మిగిలందే మనం తీసుకోవటం . ఇదిగో ఉంచు " అని ఇంకో కాగితం అందించాడు.

మౌనంగా అందుకున్నాడు.

" ఇదిగో మన కోటేశుకి 'ఛాయ్' తీసుకురా " అనరిచాడు

ఆమె స్వయంగా కప్పులో టీ తెచ్చి అందించింది.

" బాగున్నావా కోటేశూ " అంది

తలూపాడు

ఆమె లోపలకు వెళ్లిపోయింది. టీ తాగాక కప్పు కడిగి ఓ పక్క బోర్లించాడు.

కోటేశూ నీలాంటోడు దొరకటం నా అదృష్టం. నా కుటుంబం నిన్నెప్పుడూ గుర్తుంచుకుంటుంది. ఇదిగో చెబుతున్నా. నాపిల్లలకి నువ్వు అన్నలాంటోడివి. చెల్లాయి పెళ్లి చేయటం, తమ్ముడ్ని చదివించుకోవటం నీ బాధ్యత. అవునా. అని నవ్వాడు.

కోటేసన్నయ్య తలూపి బయటికొచ్చాడు.

ఆ రాత్రి వూరవతల మందు కొడుతుంటే అడిగాడో రక్షక్.

" నిజం చెబుతావా ?"

" నిజమే చెబుతాను. అబద్ధం చెప్పను "

" వ్యాగన్‌నుండి ఎంత స్టీల్ తీశావ్ ?"

" రెండు రాడ్లు "

" అమ్మేశావా?"

" ఆహా c "

" ఎంతొచ్చింది ?"

" వచ్చిదంతా అయ్యగారికిచ్చా"

" నువ్వు లెక్కపెట్టలేదా ?"

" నాకు అలవాటు లేదు "

" నీకెంతిచ్చాడు ?"

" ముందు రెండు కాగితాలు. తర్వాత ఇంకోటి "

అతను నిర్ఘాంతపోయి చూశాడు.

" నిజంగానేనా ?"

" అబద్ధం ఎందుకు చెప్పాలి "

" అంత తక్కువా ?"

" పోనీండి సారూ. ఆడపిల్లలున్నారు "

" ఏంటి ఆడపిల్లలుండేది. ఆడికొక్కడికేనా ఆడపిల్లలుంది. ఎంకెవరికీ లేరా ? అయినా దొంగనాకొడుక్కి నీతుందా ? కనీసం కూలి డబ్బులు ఇచ్చాడా ? ఎవరికి లేరు పిల్లలు. రాత్రీ పగలూ ఉచ్చుల్లో, పెంటల్లో కాపలా కాసేది మేమా ? పరుగులు తీస్తున్న వ్యాగన్‌నుండి సరుకు తీసేది నువ్వా ? ఆ నా కొడుకు పెళ్లాన్ని వాటేసుకు పడుకునుంటాడు. లేకపోతే మందుకొట్టి తొంగుంటాడు. కుక్కల్లా కాపలా కాస్తున్నాం.కనీసం కుక్క బిస్కట్లు అన్నా పెట్టాలిగా "

" అదేంటి సారూ పైనుంచి కిందదాకా ఇవ్వాలన్నాడు "

" ఆడా.. ఆ నా కొడుకా. పై వాళ్లకీ ఇవ్వడు. కింద వాళ్లకీ ఇవ్వడు. ఆడి కొడుకు ఇంజనీరవ్వాలి. ఆడి కూతురికి లక్షలు పెట్టి మొగుడ్ని కొనాలి. అందుకోసం నువ్వూ నేనూ ఆడికి సేవలు చెయ్యాలి. ఛ... ఈడి తల్లి....

కోటేశు మాట్లాడలేదు. అతన్ని చూస్తుండిపోయాడు. అతని ఆవేశం తగ్గాక అడిగాడు.

" మీరు కూడా వాటాలు పంచుకుంటారు కదా "


" ఏంటి పంచుకునేది. ఆ నా కొడుక్కి ఇతరులు తింటే పిచ్చెక్కుతుంది."

" అదేంటి సారూ... నాకు అమ్మగారితో టీ ఇప్పించారు "

" అబ్బో. గొప్ప పని చేశాడు. ఇంకో నాలుగు రాడ్లు అమ్మేసి అయ్యగారి చేతిలో పొయ్యి "

కోటేశు నవ్వాడు

" నాకు తెలియకదుగాతా. మీరెల్లి ఆయన్ని ఈ విషయం



ఎందుకు అడగకూడదు "

" చాల్లే వెనకటికి ఏదో ముతక సామెత చెప్పారు. తిననీ ఆ నా కొడుకునే తిననీ. నువ్వు మాత్రం జాగర్త. తొండ ముదిరి ఊసరవెల్లి అయినట్లు దొంగముదిరి గజదొంగ అయ్యావ్. ఈ నా కొడుకుల సంగతి నీకు తెలవదు "

" మరి నే వస్తానండి " అన్నాడు

" ఆగు . ఇక్కడ జరిగింది వాడికి తెలియకూడదు "

ఇది జరిగకా కొంతకాలం పాటు కోటేశు ఎవరికీ కనిపించలేదు.

అందరికీ అనుమానం వచ్చింది. అసలు కోటేశు ఉన్నాడా ఎక్కడికైనా వెళ్లిపోయాడా అని. మరికొందరయితే రకరకాల కథలు చెప్పుకున్నారు.

గజదొంగముదిరి బందిపోటు అయినట్లు ఛంబల్ లోయల్లోకి వెళ్లినట్లు కొందరు చెబితే, మద్రాసులో పోలీసులు అరెస్ట్ చేశారని మరికొందరన్నారు. బియ్యం, గోధుమలు, పుస్తకాలనుండి, మందుబాటిల్స్ తర్వాత స్టీల్‌కి ఎగబాకిన కోటేశు ఇప్పుడు బంగారం మాత్రమే స్మగుల్ చేస్తున్నాడని మరికొందరన్నారు.

" అలవాటయింది. ఆడు ఎక్కుడున్నా త్వరగా వచ్చేస్తే బాగుండును " అనుకున్నారు.

వారందరి మొర ఆలకించినట్లుగా కోటేశు ప్రత్యక్షం అయ్యాడు

వారం రోజులకి ఈ సారి నాలుగు రాడ్లు మందపాటివి లాగి అవతల పారేశాడు.

వాటిని ఏ రాత్రి ఎలా చేర్చాడో ఎవరికీ తెలియదు. యస్.ఐ గారి ముఖం వికసించింది. ఈ సారి పెద్ద కాగితం తీసి ఇచ్చాడు కోటేశుకి. ఇది జరిగిన నాలుగు రోజుల తర్వాత యస్.ఐ గారి ముందు అందరూ సమావేశం అయ్యారు. ఆయన నవ్వుతూనే అడిగాడు

" ఏంటయ్యా కట్టగట్టుకొచ్చారు "

" కోటేశు పని బాగుండలేదు సార్ "

" ఏం చేశాడు ?"

" ఇనపరాడ్లని బతకనీయటం లేదు "

" అలాగా "

"అలాగా కాదు సార్. ఎలా మాయం చేస్తాడో మూడో కంటికి తెలియదు"

" అది తెలుసుకోవటానికే కదా మనకి జీతాలు"

" తెలుసుకుంటాం సార్ " అన్నారు

యస్.ఐ ముఖం మాడిపోయింది. అప్పటికి ఏమీ మాట్లాడలేదు. ఆ తర్వాత హెడ్డుతో సమావేశం అయ్యాడు.

" నన్ను అల్లరి చేయాలనుకుంటున్నావా ?" అనడిగాడు సూటిగా

" అదేంటి సర్. ?"

" రెండు సార్లు మీకు డబ్బులు పంచలేదు. అంతలోనే బయటపడాలా ? అనుకోకుండా ఖర్చులు వచ్చాయి. అయినా నీకు సమస్యలుంటే నా దగ్గరకు రావాలి. అంతేగాని అందరినీ వెంటేసుకొస్తావా. రేపట్నుంచి నువ్వు యస్.ఐ వువతావ్. అప్పుడేం చేస్తావో చూస్తాకదా " అన్నాడు.

" నిజంగా మీ గురించి కాదండి "

" నాకెందుకయ్యా కథలు చెబుతున్నావ్. నేనేమన్నా కళ్లు మూసుకుని పాలు తాగుతున్నానా. అసలు నాముందు మాట్లాడటానికి ఎంత ధైర్యం మీకు "

" లేదు సార్. కోటేశు గురించే "

" చాల్లేవయ్యా ఆడి గురించి మాట్లాడితే కళ్లు పోతాయి. దేవుడు కదంటయ్యా. " అన్నింట్లో అందరికీ వాటా కుదరదయ్యా. ఈ సంగతి మనవాళ్లకి చెప్పు. నాకుండే ప్రాబ్లమ్స్ నాకున్నాయి. సాయంకాలం ఓసారి ఇంటికి రా " అన్నాడు

" యస్ సర్ " అన్నాడు

ఇది జరిగిన నెలరోజులకి -

కోటేశు ఇంకోసారి వార్తల్లోకి వచ్చాడు

ఈసారి పెద్ద ఎత్తునే ఇనపరాడ్లు మిస్సయ్యాయి. వారం పది రోజులు యస్.ఐ కోటేశు కోసం చూశాడు. తను కనిపించలేదు.కబురు చేశాడు. రెండు రోజుల తర్వాత ఇంటి దగ్గర కలిశాడు

" ఏమి కోటేశూ పిలిస్తేగాని రావా?"

" అదేం లేదండి. పనుండి ఆగిపోయాను "

" ఏం పనేంటి ?"

" మన పని కాలేదు సారూ "

" ఎందుకని ?"

" డుబ్బుల్లేవంట "

" వేషాలేస్తున్నాడా ?"

" ఇదిగోండి బయానా ఇచ్చాడు " అని అయిదు వందల కాగితం అందించాడు.

" అదేంటి చెండాలంగా. నీ దగ్గరే ఉంచు "

" నా దగ్గరెందుకండి ఖర్చయిపోతాయి " అని ఇచ్చాడు

" మరి మిగతాదెప్పుడు " అన్నాడు

" ఆరి దయ "

" దయేంటి. వూరికే దానం చేస్తున్నాడా ?"

" ఆయనలాగే అనుకుంటాడండి "

యస్.ఐ ఎందుకో కోటేశు కళ్లలోకి చూశాడు అలానేవున్నాయి. ఎలాంటి భావం లేదు.

" ఇదిగో టీ పంపించు " అన్నాడు

" లేదు సారూ. ఇప్పుడే తాగొచ్చా " అన్నాడు

యస్.ఐ మండిపోతున్న సూర్యగోళంలా వున్నాడు. అతని ముందు ' హెడ్ ' కూర్చున్నాడు.

" ఈ కోటిగాడు కనిపించటం లేదు. ఏంటి సంగతి " అ

న్నాడు అసహనంగా

" నాకూ అర్థంకావటం లేదు సార్ " అన్నాడు హెడ్డు

" ఏకు మేకయిందంటావా ? " అనుమానం వెలిబుచ్చేడు

" అంతదాకా వెళ్తాడంటారా " అన్నాడు

" ఎందుకైనా మంచిది. ఆడిమీదో కన్నేయండి "

" అలాగే "

ఆ తర్వాత హెడ్డుకోసారి కోటేశు కనిపించాడు. మనిషిలో మార్పు కనిపించింది. ముందు ఆవదం కంపులేదు. పైపెచ్చు ఇంకేదో వాసన వచ్చింది.

" అయ్యగారు కనిపించటం లేదన్నారు "

" నిజమేనండి. పనీపాటాలేకుండా ఎందుకని నేనేరాటం లేదు "

" అది సరే. అంతకుముందు వ్యవహారంలో ఆడు డబ్బిచ్చాడా ?"

" ఇచ్చాడండి. " అన్నాడు ఎలాంటి భావం లేకుండా

" మరి అయ్యగారికి....."

" ఇచ్చానుకదండి " అన్నాడు

" ఎంత ?"

" అయిదొందలండి "

" అయిదొందలా ! " అన్నాడు ఆశ్చర్యంగా

" అయ్యగారు అంతకుముందు ఇంకా తక్కువ ఇచ్చేవారండి. నేనింకా చాలా నయం కదండి "

హెడ్డుకి తల తిరగటం మొదలైంది

" ఏంటిరో " అన్నాడు

" ఆవు పాలు పిండుకోవాలిగాని పొదుగుకోసేయకూడదండి. రోజూకూలికెల్తే మనిషికి ఏభైరూపాయలిస్తన్నారు. ఏ జట్టుకూలీగానో చేరిపోతే సెంటర్ బట్టీ వంద సంపాయించుకోవచ్చు. అర్థరాత్రికూడా చలిలో ఎందుకు తిప్పలు పడాలండి రెండొందల కోసం "

" నీకష్ట ముంచుకోరులేరా " అన్నాడు నవ్వుతూ

" ఎందుకుంచుకుంటారండి. దాచుకుంటారుగాని. ఇంతకాలంనుండి నేను మీకు తెలుసు. నాకష్టం ఏమైపోయిందండి. మీ అందరూ ఏం చేశారండి. మీరు ఇళ్లు కొనుక్కున్నారు. టి.వీలు కొనుక్కున్నారు. మోటార్‌కార్లు కొనుక్కున్నారు. నేనేం చేశానండి "

" అదేంటిరా ఖర్చుపెట్టుకున్నావ్ "

" నిజమేనండి. లచ్చలచ్చలు తగలేశానండి. అందుకని ఇకనుండి బుద్ధిమంతుడ్నయిపోతున్నానండి. మీరింకోడ్ని చూసుకోండి. " అనేసి వెళ్లిపోయాడు

'హెడ్డు' పిచ్చెక్కినవాడిలా పరుగులు తీసుకుంటూవెళ్లాడు. యస్.ఐ కళ్లు ఎర్రగా మారాయి.

" ఇదంతా ఆడికి పుట్టిన బుద్ధి కాదు " అన్నాడు ఆలోచిస్తూ

" మరి .."

" మన నా కొడుకులే నూరిపోసుంటారు. ముందు అందరిమీదా ఓ కన్నువెయ్యండి.ఇంతకూ కోటిగాడు ఇంతటితో మానేసినట్టేనా ?"

" అలాగే కనిపిస్తోంది."

" ఆడిబొంద. నువ్వుస్వయంగా వెళ్లి వాడిని తీసుకురా నేను మాటాడుతా." అన్నాడు.

హెడ్డు కోటేశుని కలవటానికి వెళ్లినప్పుడు కోటేశుచుట్టూ మనుషులు కనిపించారు. అందులో కొందరు పరిచయమే. ఒకరిద్దరు కోటేశుకి సహాయం చేస్తుంటారు. ఇంకో ఇద్దరు చిన్న చిన్న దొంగతనాలు చేస్తుంటారు. అందరూ చిత్రంగా చూస్తుంటే కోటేశు వచ్చాడు

" ఏంది సారూ " అన్నాడు

" అయ్యగారు రమ్మన్నారు "

మాట్లాడకుండా అనుసరించాడు.

ఇంటికి వెళ్లగానే ముందు ఇద్దరికీ టీ తెప్పించాడు. కోటేశు కప్పుని పరిశీలించాడు. అది అంతకుముందు 'టీ' ఇచ్చిన కప్పే.



# కల్పవృక్షం ఖర్జూర రాజం

ఆత్మవిశ్వాసం అపారంగా వున్న వ్యక్తిని ఎడారిలో వదిలేస్తేఖర్జూరం పండించుకుని బతికాడట!ఎడారులలో తీపి ఒయాసిస్సులీ ఖర్జూరపు చెట్లు. ఖర్జూరం ఏ దేశానికి చెందిన పంట అన్నవిషయంలో సరైన సమాచారం లేకున్నా,ఇది పర్షియా పంట అని కొందరి అభిప్రాయం.సుమారు ఎనిమిది వేల సంవత్సరాల నుంచి ఖర్జూరాన్ని మనిషి ఉపయోగించుకుంటున్నాడని సిరియా,ఈజిప్టులలో లభించిన ఖర్జూరాల అవశేషాలనుబట్టి నిర్ధారించారు. ఇంగ్లీషులో ఖర్జూరాన్ని 'డేటాపాం' అంటారు.దీని శాస్త్రీయనామం ఫియోలిక్స్.జీసస్‌క్రీస్తును జెరూసలెం ప్రజలు ఖర్జూర రెమ్మలతో ఆహ్వానించారని బైబిల్‌లో ప్రస్తావించారు.ఖురాన్‌లోను ఖర్జూరం ప్రస్తావన వుంది.ప్రాచీన నాణాలు,రాజముద్రలపై కూడా ఖర్జూరవృక్షాలు చిత్రాలు వున్నాయి.సౌదీఆరేబియా,అస్సిరియా,గ్రీసులలో ఖర్జూరపు చెట్లను పవిత్ర చిహ్నంగా భావిస్తారు. మధ్యప్రాచ్య,ఉత్తరాఫ్రికా దేశాల్లో ఖర్జూరం విస్తారంగా పండుతుంది.అక్కడ వంద రకాల ఖర్జూరం చెట్లు వున్నాయి. కోకోనట్‌ఫాం,ఆఫ్రికన్‌ఫాం నూనె ఉత్పత్తితో పాటు అదేపేరుతో ఖర్జూరపు సబ్బులు కూడా తయారవుతున్నాయి.ఖర్జూరపు చెట్టు 60నుండి100అడుగుల వరకు పెరుగుతుంది.పిల్ల మొక్కలు 10నుండి15సంవత్సరాలలో కాపుకు వచ్చి,దాదాపు 200సంవత్సరాల పాటు ఫలసాయాన్నిస్తాయి.ఖర్జూరంలో రాజఖర్జూరం,ఖుద్రానీ,ద్వీపఖర్జూరం,జైదీఖర్జూరం,సులేమానీ,షామరోన్,ఛోహరా, భూఖర్జూరి రకాలు వున్నాయి. ఖర్జూరాన్ని డ్రై ఫ్రూట్‌గా ఉపయోగిస్తారు. ఈ పండ్లలోని గింజలను తొలగించి బాగా వత్తి రొట్టెలను తయారుచేస్తారు.మనదేశంలో రాజస్తాన్,గుజరాత్,కచ్‌పంజాబ్ భాగంలో ఖర్జూరం విస్తారంగా పండుతుంది.

**–షేక్ అబ్దుల్ హకీం జాని**



" నిన్ను నా బిడ్డలా చూసుకున్నా " అంటూ ఆరంభించబోయాడు యస్.ఐ.

" అయన్నీ ఇప్పుడెందుకుసారూ. నన్నెందుకు పిలిపించారో చెప్పండి " అన్నాడు

" బాలన్స్ పైసలేం చేశావ్ "

" ఖర్చయిపోయాయి "

" అంత డబ్బు ఖర్చు పెట్టావా ?"

తలూపాడు

కోటేశుని చూస్తుంటే లోపలికి తీసుకుపోయి కుళ్లబొడిచేయాలనేంత ఆవేశం కలుగుతోంది. కానీ తమాయించుకుంటున్నాడు.

" నీకు మొత్తం సంగతులన్నీ కూర్చోబెట్టి చెప్పాకదరా "

తలూపాడు

" మరిట్లా చేస్తావా ?"

" ఇకనుంచి మనం వ్యవహారం మాట్లాడుకోవాలి సారూ "

" ఎందిరా అది "

" చేసినపనిలో చెరిసగం "

ఆ మాట వినిపించనట్లు లేచి లోపలికి వెళ్లాడు. చల్లటి నీళ్లతో ముఖం కడుక్కుంటేగాని ఆ ఆవేశాన్ని తగ్గించుకోలేకపోయాడు.

" చెయ్యిదాటిపోయావురా కోటేశూ "అనుకున్నాడు

" ఏమన్నావ్. నీకు సగం వాటా ఇవ్వాలా . తల తిరుగుతుందా ? మిగతావాళ్లందరినీ ఏం చేయమంటావ్ ?"

" ఆ సంగతి నా కెందుకండి "

" అది ఎవడబ్బసొమ్మురా ఇష్టమొచ్చినట్టు పంచుకోవటానికి " అన్నాడు కోపంగా

" ఎవడబ్బదీ కాదు సారూ, గవర్నమెంటుది. అయినా ఇన్ని రోజులనుండి ఎన్ని పైసలిచ్చారని అడిగానా. ఇచ్చింది తీసుకున్నా. ఇప్పుడు నాకూ ఖర్చులు పెరిగాయి. పెళ్లి చేసుకుంటున్నా "

" నీకు పెళ్లెందుకురా. రోజుకో ముండ కావాలిగా "

" నాకేంది సార్. చానా మందికి కావాలి "

అప్రయత్నంగా ఇంట్లోకి తొంగి చూశాడు.

" అట్లయితే బాలన్స్ ఇవ్వనంటావ్ "

" నా దగ్గర పైసలెక్కడున్నాయి "

సీరియస్‌గా తలూపాడు.

" ఓ పని చెయ్యి. ఈ సారినుండి నీకు ఓ వంతు ఇస్తా. సగం కుదరదు. అయినా సగం నాకే రాదు. రేపు ఏదైనా జరిగితే సమాధానం చెప్పుకోవాల్సింది నేను. ముందో పని చెయ్యి. రెండు రోజుల్లో వ్యాగనొస్తుంది. ఈ సారికి పాత బాకీ తీర్చు. వచ్చేసారినుండి నువ్వు చెప్పినట్లే "

కోటేశు మాట్లాడలేదు

" అట్లా చెయ్యరా " అన్నాడు హెడ్డు

బలవంతంగా తలూపాడు

" సరే వెళ్లు " అన్నాడు యస్.ఐ

చాలాసేపటిదాకా ఆలోచిస్తుండిపోయాడు

" ఇంకవీడితో కష్టమయ్యా " అన్నాడు

" అవును సార్ "

" ఈ సారికిగానీ, ఆ తర్వాత బుక్ చేసి కడ్డీలెనక్కి పంపిస్తే కొడుక్కి సగం వాటాలిస్తారు " అన్నాడు

" అలాగే సార్ "

" కోటేశుగాడికిదే చివరి దొంగతనం " అన్నాడు యస్.ఐ ఆలోచిస్తూ

****

మధ్యాహ్నం సీటు వెనక్కివాలి జర్దా పాన్ నములుతుంటే పోస్ట్‌మాన్ వచ్చి ఓ కవరందించాడు. తాపీగా చించాక నిటారుగా కూర్చున్నాడు. మరుక్షణం సిగరెట్ వెలిగించాడు. ఆ తర్వాత ఒకటికి నాలుగుసార్లు ఆ ఉత్తరం చదివాడు. ముఖంలో రంగులన్నీ మారుతున్నాయి. తిరిగి ఉత్తరాన్ని కవర్‌లో ఉంచాడు. కొద్దిసేపు ఆలోచించాడు. ఎవర్నో పిలిచి ఏదో చెప్పాడు . ఇంటికి వెళ్లిపోయి డ్రెస్ ఛేంజ్ చేసుకున్నాడు. బీరువానుండి డబ్బు తీసుకున్నాడు.

" నేను ఎల్లుండి వస్తా " అన్నాడు

" ఎక్కడికి " అంది

" ఆఫీస్‌పనిమీద వెళ్తున్నా " అన్నాడు.

అంతకుమించి వివరాలు చెప్పడుకాబట్టి అడగలేదు.

ఆ రాత్రి కోటేశు ఇద్దరు మిత్రుల్తో కలిసి తన పని తాను చేసుకుపోయాడు. ఆ మరుసటి రోజు యస్.ఐ ముఖంలో కాంతులు తగ్గగా వచ్చాడు. ఎవరితోనూ మాట్లాడలేదు. చాలా సీరియస్‌గా ఉన్నాడు. ఆయన్ని పలకరించటానికి భార్యకే భయం వేసింది. అయితే ఎక్కువ సమయం ఆగలేకపోయాడు. ఆ రాత్రి హెడ్డుని పిలిపించుకున్నాడు.

డాబా మీద కూర్చున్నారు. ఓ హాఫ్ బాటిల్ ముందుంది.

" కొంపమునిగిందయ్యా హెడ్డూ " అన్నాడు

" ఏం జరిగింది సార్ "

" మన స్టేషన్ మీద కంప్లెయింట్స్ వెళ్ళాయి "

" ఎవరు రాశారు సార్ "

" ఎవరో ఎందుకు రాస్తారు. అన్ని విశేషాలు తెలిసినవాడే రాస్తాడు. మనలోనే ఎవడో ఉన్నాడు. అందుకే ఇంతకుముందే నీకు చెప్పా. మన జనాభా మీద ఓ కన్నేసి వుంచమని "

" ఆ పనిలోనే వున్నాను. ఇంకెవరూ దొరకలేదు "



" ఏదో సరిచేసి వచ్చాను. ఇదంతా చూస్తుంటే చాలా చిరాగ్గా వుంది. ఇంక కోటేశుగాడ్ని మనం వదిలించుకుంటే మంచిది "

" నిన్న పనయింది "

" మరి వాడొచ్చాడా ?"

" ఇంకా రాలేదు సార్ "

" ఆడిమీద నాకనుమానం వస్తోందయ్యా"

" బుక్ చెయ్యమంటారా ?"

" ఆడ్నే కాదు. మొత్తం ఆ సరుకు కొనేవారందరినీ బుక్ చేయాలి. కడుపురగిలిపోతోంది. కాకుల్ని కొట్టి గద్దలకేసినట్లు పేరు మనది. ఎంత ఖర్చయిందనుకున్నావ్ "

" ట్రాన్స్‌ఫర్స్ వస్తాయంటున్నారా సార్ "

" అవీ ఉండోచ్చు. ముందు మన పైసలు మనం పీక్కోవాలి. ఆ తర్వాతే కోటిగాడి పని చూడటం "

" అవును సార్. ముళ్లకంపమీద బట్టలు వేశాం " అన్నాడు

. కోటేశు రాలేదు. ఎవరికో కనిపించి అయ్యగారికి పనికాలేదని చెప్పమన్నాడు.

ఈ లోగా మరికొన్ని సంఘటనలు జరిగిపోయాయి.

యస్.ఐ.గారికి ఫోన్ వచ్చింది. తిరిగి ముఖంలో రంగులు మారిపోయాయి.

" మరెట్లా ? " అన్నాడు.

" ఏం భయంలేదు. నేను మేనేజ్ చేస్తాను " అన్నాడతను అవతలివైపునుండి

ఫోన్‌పెట్టేక వరుసగా నాలుగు సిగరెట్లు తగలేశాడు.

ఆ సాయంకాలం అందరినీ సమావేశపరిచాడు.

అందరి ముఖాల్లోకి సూటిగా చూశాడు.

" ఇక్కడికి మీ అందర్నీ ఎందుకు పిలిచానో మీలో కొంతమందికి తెలిసేవుంటుంది. ఇప్పటివరకూ మీరు ఇలా ఉద్యోగాలు చేస్తున్నా నేను చూసీ చూడకుండా పోయాను. మనలో ఎవరో పైకి కంప్లయింట్ పంపించారు. ఇప్పుడు ఏకంగా పైనుండి మనమీదకు ఇన్‌స్పెక్షన్‌కి రాబోతున్నారు. అందుకని ఈ రోజునుండి అన్నీ బంద్. చాలా జాగ్రత్తగా ఉండండి "

ఆ తర్వాత మరికొన్ని ఆఫీస్ విషయాలు మాట్లాడాడు.

అందరూ బయటికొచ్చాక తిరిగి గుసగుసలు ఆరంభం అయ్యాయి. ' ఎం జరిగిందంటావ్ ' అని ఎవరికి వారు ఎదుటివాడినడగటమే.

" పాపం మరీ ముదిరిపోతే ఇలానే జరుగుతుంది " అన్నాడో పోలీస్. ఆ సమావేశం తర్వాత టౌన్‌లో కొంతమంది ఇనపకొట్లమీదకు వెళ్లారు. వాళ్లముందుగా ' రండి సార్ ' అంటూ ఆహ్వానించారు.

ఇకనుంచి దొంగసొత్తుకొంటే పరిణామాలు సీరియస్‌గా వుంటాయి" అని హెచ్చరించాడు.

" అబ్బే మనదగ్గర అలాంటి వ్యాపారమే లేదు " అన్నారు

హెడ్డుతోమాత్రం " ఏమిటిపైనుంచి మొగుళ్లొస్తున్నారా ?" అనడిగారు. హెడ్డు నర్మగర్భంగా నవ్వాడు.

బుక్ చేయటానికి కోటేశు కోసం వెతికారు. రెండు రోజులదాకా కనిపించలేదు. మూడో రోజున కనిపించాడు. చాలా సీరియస్‌గా మాట్లాడాడు.

" బుక్ చెయ్యటం, కొట్టడంలాంటివి చెల్లదు. మీరుగనక నన్ను ఏదో చేయాలనుకుంటే మీ అందరి జాతకాలు బయటపెడతా. ఆ తర్వాత మీ ఇష్టం" అన్నాడు.

డబ్బుల గురించి మాట్లాడనే లేదు.

ఇదంతా జరుగుతుండగా పైనుండి ఓ కమిటీ రాబోతుందని తెలిసి యస్.ఐ కి చెమటలు పట్టేశాయి. మొత్తం స్టేషన్‌లో జరిగే కార్యక్రమాలన్నీ వారు సమీక్షిస్తారని తెలిసింది. అతి రహస్యంగా యస్.ఐ హెడ్డుతో సమావేశం అయ్యాడు.

" ఇంక కోటిగాడికి భూమ్మీద నూకలు చెల్లిపోయాయి" అన్నాడు.

" అంతేనంటారా ?"

" అంతేమరి . ఆడ్ని బుక్ చేస్తే ఏం జరుగుతుందో చెప్పాడు కదా. అందులోనూ వస్తుంది మనోళ్లు కాదు. పైనుండి."

అయితే ఏం చేద్దామంటారు "

" కోటిగాడ్ని ఎన్‌కౌంటర్ చేయటమే " అన్నాడు తాపీగా

హెడ్డు నోటంట మాటరాలేదు

" గొడవలయిపోతాయేమో సార్ "

" ఆడు బతికుంటేనే గొడవలు జరుగుతాయి"

" కానీ......"

" ఏంటి ఆలోచిస్తున్నావ్. ఎన్‌కౌంటర్ చేసేది నక్సలైట్లనే కాదు. కోటేశులాంటి గజదొంగల్ని కూడా "

" అదెక్కడ సార్ "

" ఎక్కడోనా. సిగ్నల్ అవతల. వ్యాగన్లు ఆగుతాయి కదా. స్టేషన్‌కి అయిదుకిలోమీటర్ల దూరంలో ఎక్కడో చోట చూడండి. ఆడ్ని పిలుచుకురావటం అక్కడినుండి స్టీలు తీసుకుపోరా అనటం. అప్పుడే నా కొడుకుని సఫా "

హెడ్డు తలవంచుకున్నాడు

" ఏంటయ్యా. ఏవన్నావుంటే చెప్పు"

" ఏంలేదు సార్. జీవితంలో ఇది మొదటి కేసు "

అదా" అని నవ్వాడు

" మనం ఇక్కడపడ్డాంకాబట్టి సరిపోయింది. అదే ఏ రిజర్వ్ కానిస్టేబుల్సో లేదా ఆర్మీలోనో, పోలీసుల్లోనో అయితే ఈ పాటికి ఎంతమంది అయిపోయి ఉండేవారో. అయినా ఆడు బతికుంటే మనకి చాలా రిస్కులున్నాయి. రేపట్నుంచి పైనుండి సతాయిస్తుంటారు. నువు సరేనంటే బాధ లేదు. ఎటూ సర్వీసు కంప్లీటయింది. ఇంక ఈ స్టేషన్లో ఎక్కువ కాలం నన్నుంచరు " అన్నాడు

" అదేంటి సార్ ".

పట్టాల మీద కూర్చుని విప్పాడు. ఆ ప్రాంతమంతా వాసన ఒక్కసారిగా గుప్పుమంది. ఒకటి అందుకుంటూ అన్నాడు

" ఇప్పుడుగాని మందుంటే బాగుండేది "

ఒకతను జేబులోనుండి బాటిల్ తీశాడు

" అర్థమైపోయింది " అన్నాడు

ముగ్గురూ ఉలిక్కిపడ్డారు

" ఏంటి సారూ. ఇక్కడ పార్టీ చేసుకుంటున్నారా. అయినా నాకు ముందు చెబితే నేను అన్ని ఏర్పాట్లు చూసేవాడినికదా " అని బాటిలందుకుని సీల్ తీశాడు. గొంతులో కొంచెం వొంపుకొని బజ్జీ కొరికాడు.

" తినకండి సారూ. మళ్లీ తెమ్మంటారు "

" అది కుదర్దులే "

" ఎందుకు కుదరదు సార్ "

" అర్థరాత్రి ఎక్కడ దొరుకుతాయి " అన్నాడతను మెల్లగా ఇద్దరు బజ్జీలు అందుకున్నారు.

" మీరూ తినండి " అన్నాడు. అతను మాట్లాడకుండా జేబులో బాటిల్ తీశాడు

" అబ్బో... మీరు ముగ్గురూ మూడు బాటిల్స్ తెచ్చుకున్నారన్నమాట "

" అది సరే కోటేశూ అయ్యగారికి నీమీద కోపంగా ఉంది "

కోటేశు నవ్వాడు

బాటిల్ ఖాళీ అయింది.

"అయ్యగారి మీద మీకు కోపం లేదా"అన్నాడు

" మా కెందుకు కోపం "

" వచ్చిందంతా ఆయన తినేత్తన్నాడని . అట్టాగే అయ్యగారికి నామీద కోపంగా ఉంటుంది. రెండు సార్లకే అయ్యగారికంత కోపమొస్తే ఇన్ని రోజులుగా నా కెన్ని సార్లు కోపం రావాలి "

" కోపం తెచ్చుకోవటానికి నువ్వెవరివిరా "

" మనిషిని సారూ "

" అని నువ్వనుకుంటే సరిపోద్దా "

"మనిషంటే ఎవరు బాబూ. అయ్యగారేనా ?"

" నువ్వు మాత్రంకాదు. అందుకే నువు కోపం తెచ్చుకోకూడదు "

" తెచ్చుకుంటే ఏటవుద్ది బాబూ " అన్నాడు

అతను పక్కకి జరిగి చెయ్యి గట్టిగా పట్టుకున్నాడు

" ఏంటి బాబూ" అంటుండగానే ఇంకో చెయ్యి పట్టుకున్నారు

కోటేశు నవ్వటానికి ప్రయత్నం చేశాడు.

" నేను కోపం తెచ్చుకోనుగానీ బజ్జీలు తిననీండి సారూ "

" తిన్నాయి చాల్లేరా "

" పోనీ మీరు తినండి "

" మమ్మల్నెక్కడ తిననిచ్చావురా. ఈ మధ్య నీ కసలు చాలటం లేదు కదా " అని మరి కాస్త గట్టిగా పట్టుకున్నాడు

" చెయ్యి నొప్పెడుతుంది. వదలండి సారూ " అన్నాడు

" గురూ ఇంకా కూర్చున్నావేంటి " అన్నాడు

అతని కళ్లు ఎర్రబడ్డాయి. భుజాలమీదనున్న తుపాకి చేతుల్లోకొచ్చింది. జేబులోనుండి తూటా తీశాడు.

కోటేశుకేమీ అర్థంకావటం లేదు.

" ఏమైంది సారూ "

" ఏం కాలేదు. అరవబోకు "

" ఆయన తుపాకి తీస్తంటే ఏం కాలేదంటారేంటండి "

" కాపలాకి లేరా నోర్మూయ్ "

" ఏంటి సారూ.. నన్నేం చేస్తన్నారు. చంపేస్తన్నారా " అన్నాడు కంఠం వణికింది. మనిషి గింజుకున్నాడు. ఎవరూ మాట్లాడలేదు. కోటేశుకి ఏడుపొచ్చింది.

" సారూ మీకు నేనేం అన్యాయం చేశాను. నన్ను వదిలెయ్యండి. ఇంక ఈ వూర్లో కనిపించను. ఎక్కడికైనా పారిపోతా. ఇంక జన్మకి రైలు పట్టాల మొకం చూడను. ముష్టెత్తుకు బతుకుతా. కావాలంటే ఇదిగో ఈ చెయ్యి తీసుకోండి. ఈ కాళ్లు తీసుకోండి. నన్ను సంపబాకండి. నాకూ అమ్ముంది. అయ్యున్నాడు. బాబూ మీ పాదాలకి మొక్కుతా నన్నొదిలేయండి. సారూ...... నన్నన్నాయం చేయకండి "

ఏడుస్తున్నాడు.

రెక్కలు గట్టిగా పట్టుకొని విపరీతమైన టెంక్షన్‌తో చూస్తున్నారు.

వేల ట్రిగ్గర్‌మీద బిగుసుకుంటోంది

అతను కళ్లు మూసుకున్నాడు

"భగవంతుడా!నన్ను ఇందుకా పుట్టించావ్.ఈ నేరం నీదే "

" కోటేశూ " పిలిచాడు

" బాబుగారూ " భోరుమన్నాడు

" నీ మీద నాకెలాంటి కోపం లేదు "

" నిజంగానా సారూ "

" అవును. నా తల ఈ ఉద్యోగానికి అమ్ముకున్నాను. నా శరీరం నాది కాదు. ఈ జానెడు కడుపుకోసం, నాలుగు రోజులు బతకటం కోసం ఇంత నీచమైన పని చేస్తున్నాను "



" వద్దు బాబూ..... వద్దు "

" నన్ను క్షమించుకోటేశూ. నేను నిమిత్తమాత్రుడ్ని.... ఇలాంటి దౌర్భాగ్యం ఎవరికీ పట్టకూడదు...

" ఒరేయ్... మీరు మనుషులు కాదురా.. మనుషులకానేకాదు "

అతని చేతి వేలు ట్రిగ్గర్ని నొక్కింది

" ఢాం " అంది

ప్రకృతి అంతా ఒక్కసారిగా తుళ్లిపడ్డట్టయింది.

" అమ్మా " అన్నాడు

పొట్టదగ్గర చేతులు పట్టుకున్నాడు. ఇద్దరూ చేతులొదిలేశారు.కాల్వలుగా రక్తం పారుతోంది. పట్టాలమీద విరుచుకుపడ్డాడు. తిరిగి పెద్ద మూలుగు... కాళ్లు టపటప కొట్టుకుంటున్నాయి.ముగ్గురూ అలా చూస్తూ నిలబడ్డారు.

కొద్ది క్షణాలు....

తిరిగి నిశ్శబ్దం....

అతనింకా నమ్మలేకపోతున్నాడు. ఇదంతా ఏ నాటకంలోని సన్నివేశంలానోవుంది. కోటేశు లేచి నడిచి వెళ్లిపోతే బాగుండును.....

ఒకతను జేబులోని బాటిల్ అందించాడు.

అప్రయత్నంగా అందుకున్నాడు.

" మేం వెళ్లొస్తాం గురూ " అన్నాడు

" నన్ను వదిలేశా "

" రమ్మని చెప్పారు కదా "

" కోటేశు మనుషులు వస్తారేమో "

" రారని చెప్పారు. వస్తే కాల్చేయ్ "

" రెండో హత్యా?"

" దీన్ని హత్యనరు "

" త్వరగా రండి "

మెల్లగా చీకట్లో కలిసిపోయారు.

అటుచూడకూడదనుకుంటాడు. చూడకుండా ఉండలేడు. అంత చీకట్లో కోటేశు ముఖం కనిపించటం లేదు. కసితో, అసహ్యంతో ముఖం నిండిపోయుంటుంది. చివరి క్షణాల్లో ఎంతగా విలవిలలాడిపోయాడు. ఇంతకుముందుదాకా నవ్విన కోటేశు ఇప్పుడిలా.....

ఈ వార్త వినగానే నవ్వుకుంటాడా ? పీడవిరగడైందనుకుంటాడా ?మనిషిప్రాణం నిలువెల్లా తీయించినందుకు తనలో తాను దహించుకుపోడా ?అసలు నవ్వెలా వస్తుంది ? ఇంక రేపటినిండి ప్రశాంతంగా ఎలా ఉండగులుగుతాడు? ఇది వింటే పిల్లలేమంటారు ? భార్య ఏమంటుంది?

మా కోసం ఇదంతా చేయమని మేం అడిగామా అంటే సమాధానం ఏమిటి ? అతనిలో పారేది నీళ్లా ? రక్తమా ? అది గుండా ?పాషాణమా ?

చల్లటిగాలి అదోరకం శబ్దంతో దూసుకొస్తోంది. కోటేశు ఈలపాటలా వుంది. ఈ వార్తను మోసుకెళ్లి ఆ పేటకు చెబుతుందేమో ! అప్పుడు పరుగుపరుగున వస్తారా?వారి పిడికిళ్ల బిగుసుకుంటాయా?కంటికి కన్ను అంటారా.....

బాటిల్ తిరిగి నోటికానించాడు.

కోటేశు శవం అలా నిర్జీవంగా పడుంది

అతని శరీరం జీవంతో స్తంభించింది.

క్షణాలు...నిముషాలు..గంటలు దొర్లిపోయాయి. ఎవరూ రావటం లేదు. అసలు వస్తారో రా రో అర్థం కావటం లేదు.

ఒక్కసారిగా భయం... అంతలోనే కసి... మరుక్షణం అసహ్యం... సిగ్గు... రకరకాల భావాలు నిలువెల్లా కమ్మేసి అతన్ని కుదిపేశాయి. అతను మనిషో, శవమో అర్థంకాని స్థితిలో ఉండగా ఎవరో భుజం పట్టి కుదిపారు.

" ఎవరూ ? " బిగ్గరగా అరిచాడు

భయపడకు. మేమే "

వెర్రి చూపులు చూస్తూ కూర్చున్నాడు.ఎవరి పనుల్లో వారు మునిగిపోయారు. ఏం చేస్తున్నారో అతను గమనించటం లేదు.

' ఈ క్షణంనుండి నేను జీవించే శవాన్ని' అనుకున్నాడు.

****

గాఢంగా నిట్టూర్చాడు లక్ష్మీపతి

రాజయ్య చెప్పటం ఆపి అన్నాడు.

" నాకు బాగా చెప్పటం రాదు. వస్తే ఇంకా బాగా చెప్పి ఉండేవాడిని " అన్నాడు.

" నువ్వెలా చెప్పినా విషయం అర్థమైంది. ఇంతకూ ఆ కాల్చిన మనిషి నీకు మాత్రమే ఎందుకు చెప్పాడు " అన్నాడు

" ఏమో అతన్ని అడగాలి " అన్నాడు

" ఊహించకూడదూ "

" నేను అతనికి బాగా నచ్చి ఉండొచ్చు. అందుకే చెప్పాడు. రెండవది ఇలాంటి విషయాన్ని ఎవరితోనూ చెప్పుకోకుండా ఎలా ఉంటాడు ?"

" ఇదేమంత గొప్ప విషయంకాదుకదా " అన్నాడు లక్ష్మీపతి

" అందుకే చెప్పుకోవటానికి మనిషి కావాలి. గొప్ప విషయాలైతే ఆనందంగానే చెప్పుకుంటారు "

లక్ష్మీపతి తలూపాడు

